తెలంగాణ

# తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :02, సంచిక : 340 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, మంగళవారం మార్చి 18, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur









## రూ.6 వేల కోట్లతో

# ‘రాజీవ్ యువ వికాసం’

☛శాసనసభ ప్రాంగణంలో ప్రారంభించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 17(తెలుగు - వెలుగు):** రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఆలోచనతో రూ.6 వేల కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం ‘రాజీవ్ యువ వికాసం’ కార్యక్రమాన్ని చేపట్టిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. స్వయం ఉపాధి కింద అసలైన, అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ పథకం ప్రయోజనం చేకూరాలని స్పష్టం చేశారు. జూన్ 2వ తేదీన 5 లక్షల మంది లబ్దిదారులను ప్రకటిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థిక సహాయం అందించడానికి ఉద్దేశించిన ‘రాజీవ్ యువ వికాసం’ కార్యక్రమాన్ని శాసనసభ ప్రాంగణంలో ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో పాటు మంత్రివర్గ సహచరులు, ఆయా రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధుల సమక్షంలో ముఖ్యమంత్రి వివరాలు 2లో



### తెలంగాణ ప్రతినిధుల లేఖలకు

# ఆమోదం

- వారానికి రెండు రోజులు బ్రేక్‌కు టిటిడి అనుమతి

**తిరుమల, మార్చి 17(తెలుగు - వెలుగు):**తెలంగాణ ప్రజాప్రతి నిధులకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి శుభవార్త వినిపించింది.. వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ వివరాలు 2లో




### బీసీ బిల్లు దేశానికే

# రోల్ మోడల్

## తెలుగు వర్సిటీకి

# సురవరం ప్రతాపరెడ్డి పేరు

☛బిల్లును ఆమోదించిన తెలంగాణ శాసనసభ

☛చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు పొట్టి శ్రీరాములు పేరు

☛కేంద్ర మంత్రులకు సిఎం రేవంత్ సూచన



**హైదరాబాద్, 17(తెలుగు - వెలుగు):** తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరుకు బదులు.. సురవరం ప్రతాపరెడ్డి పేరు పెడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప్ రెడ్డిపేరు పెట్టాలని రాష్ట్ర గత శాసనసభ వివరాలు 2లో

## ఉగ్రవాదంపై

# ఉమ్మడి పోరు

☛భారత్-న్యూజిలాండ్ నిర్ణయం



**న్యూఢిల్లీ,17(తెలుగు - వెలుగు):** ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, ఉగ్రవాదంపై సమష్టి పోరాటానికి భారత్-న్యూజిలాండ్ నిర్ణయించాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఉభయదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగు పరచుకోవడం, అంతర్జాతీయ సవాళ్లను కలిసికట్టు-గా ఎదుర్కోవాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. న్యూజి లాండ్ ప్రధాని క్రిష్టోపర్ లక్సన్ తో భేటీ- అనంతరం ఉభయులూ సంయుక్తంగా మీడియా వివరాలు 2లో

## తెలంగాణలో పిచ్చోడి చేతిలో

# రాయిలా పాలన

☛మాపై నిందలు మోపినప్పుడు మేం ఎన్నో బాధలు పడ్డాం..

☛మాకు కుటుంబాలు ఉన్నాయ్.. వారు గతంలో ఎన్నో బాధలు పడ్డారు

☛రెవెన్యూను సాధించడంలో రేవంత్‌రెడ్డి ఘోర విఫలం

☛రేవంత్‌రెడ్డి భాష జుగుప్సాకరం : అసెంబ్లీలో కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్, మార్చి 17(తెలుగు - వెలుగు):** గతంలో రేవంత్‌రెడ్డి తన పట్ల చేసిన వ్యాఖ్యలపై మా కుటుంబాలు ఎంతగానో బాధపడ్డాయని, మాకు కుటుంబాలు ఉన్నాయనే విషయాన్ని మరిచి ఎన్నోసార్లూ ఇష్టారీతిన విషయాన్ని మాజీమంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయి మాదిరి తయారైందని ఘాటువ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా పలు కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి అప్రూవర్‌గా మారి.. తన పాలన అట్టర్ ఫ్లాప్ అని తానే చెప్పారన్నారు. 71 వేల కోట్లు రెవెన్యూ తీసుకురాలేమని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. 2014లో రేవంత్ లాంటి మూర్ఖుడు సీఎం అయి ఉంటే.. తెలంగాణ వెనక్కి పోతుందన్న సమైఖ్యాంధ్రనేతల మాటలు నిజం అయ్యేవన్నారు. ‘కుటుంబాలు మాకు లేవా.. పిల్లలు మాకు లేరా? రేవంత్‌కే ఉన్నారా? నాకు అడ్డమైనవారితో లింకులు పెట్టిన నాడు.. మా కుటుంబాలు బాధ పడలేదా? ఢిల్లీలో రేవంత్ రెడ్డి దూకిన గోడలు, హైదరాబాద్‌లో దాటిన రేఖలు, వాణిలు బయట పెట్టాలా? పిచ్చి పనులకు చేస్తున్నారు కాబట్టే.. సీఎంను ప్రజలు తిడుతున్నారు.. దానికి ఎవరు ఏం చేస్తారు? నిండు సభలో బట్టలు విప్పి కొడాతమని రేవంత్ బజారు భాష మాట్లాడారు’ అంటూ ఫైర్ అయ్యారు. మెదటి ఏడాదిలో రేవంత్ రెడ్డికి పాస్ మార్కులు కూడా రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. సంపద సష్టించే జ్ఞానం, తెలివి రేవంత్ రెడ్డికి లేదని విమర్శించారు. రాష్ట్రాన్ని క్యాన్సర్ రోగితో పోల్చితే.. తెలంగాణ పెరుగుతుందా అని ప్రశ్నించారు. కేంద్రంతో సఖ్యతగా ఉండి.. నిధులు సాధిస్తానని ఎంత తెచ్చారని నిలదీశారు. కేసీఆర్‌పై కోపంతో.. రైతులను గోస పెడుతున్నారని ఫైర్ అయ్యారు. గాసిప్స్ బంద్ చేసి.. రేవంత్ రెడ్డి గవర్నరెన్స్‌పై దృష్టి పెట్టాలని హితవుపలికారు. పదిహేనేళ్ళగా రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్‌లో పత్తాలు ఆడేవారితో గాసిప్స్ నడపటం అలవాటంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్ర బడ్జెట్ గురించి చెప్పమంటే.. సీఎం ఢిల్లీకి పంపే మూటల లెక్కలు చెప్తున్నారన్నారు. ఖర్గే, రాహుల్, ప్రియాంకగాంధీ, కేసీ వేణుగోపాల్‌కు వివరాలు 2లో




## డీ లిమిటేషన్‌పై

# ఉమ్మడి పోరు

- కలసికట్టుగా ముందుకు సాగాలని నిర్ణయం
- అఖిలపక్ష భేటీలో ప్రభుత్వం వెల్లడి
- సమావేశానికి బిజెపి, బిఆర్ఎస్ దూరం



## ప్రతిపక్షాలను మాట్లాడనివ్వడం లేదు : అక్బరుద్దీన్ ఓవైసీ

**హైదరాబాద్, మార్చి 17(తెలుగు - వెలుగు):** ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సభ నిర్వహణపై ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా.. అధికార పక్షానికే ఎక్కువ సమయం కేటాయించడాన్ని ఓవైసీ తప్పుబట్టారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. సభలో మాట్లాడుదామంటే మైక్ ఇవ్వరు.. అధికార పక్షం ఇలా చేయడం మంచిది కాదు. శాసనసభను నడపడంలో ఈ ప్రభుత్వం వివరాలు 2లో

### నాలుగు రోజుల్లో పెరగనున్న

# ఎండల తీవ్రత



**హైదరాబాద్, మార్చి 17(తెలుగు - వెలుగు):** రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. చాలాప్రాంతాల్లో 40డిగ్రీల పైబడి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరో 4 రోజులు పాటు ఎండల తీవ్రత ఇదే రకంగా కొనసాగనుంది. ముఖ్యంగా మంగళవారాల్లో కొమరం భీం, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అయితే, 21 నుంచి 24 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఓ మాదిరి వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. ఇక, హైదరాబాద్‌లో వచ్చే మూడు రోజుల్లో 38-40 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యే వివరాలు 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# తెలంగాణ ప్రతినిధుల లేఖలకు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేయడం.. టీటీడీ కూడా సిఫార్సు లేఖలకు అనుమతిస్తామని చెప్పినా.. అది కార్యరూపం దాల్చకపోవడంతో.. టీటీడీ అధికారులపై విమర్శలు పెరిగాయి.. ఈ నేపథ్యంలో.. తెలంగాణ ప్రజాప్రతినిధులకు శుభవార్త చెప్పింది టీటీడీ.. మార్చి 24వ తేదీ నుంచి తెలంగాణ ప్రజా ప్రతినిధులు సిఫార్సు లేఖలు స్వీకరించబోతోంది అయితే, తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై సోమవారం, మంగళవారాల్లో బ్రేక్ దర్శనాలు కల్పించనున్నారు. ఇక, బుధవారం ,గురువారం రోజుల్లో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను జారీ చేయనున్నట్టు తిరుమల తిరుపతి దేవస్థానం స్పష్టం చేసింది.

# ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో పాల్గొన్నారు. న్యూజి లాండ్ ప్రధాన లక్సన్ మాట్లాడుతూ, భారతదేశంతో పటిష్ట సంబంధాలకు తాము కట్టు-బడి ఉన్నామని అన్నారు. ఇరుదేశాల మధ్య వారధిగా న్యూజి లాండ్‌లోని ఎన్ఆర్ఐలు నిలుస్తున్నారని ప్రశం సించారు. న్యూఢిల్లీకి తనను ఆహ్వానించిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కాగా, లక్సన్ పర్యటన సందర్భంగా రక్షణ రంగంలో రెండు దేశాల మధ్య సహకారాన్ని కొనసాగించే ఒక ఒప్పందంపై ఇరుదేశాలు సంతకాలు చేశాయి.

# నరేంద్ర మోడీకి లేఖ రాసిన సీఎం రేవంత్...



**హైదరాబాద్, మార్చి 17(తెలుగు - వెలుగు):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అపాయింట్‌మెంట్ కోరుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లేఖ రాశారు. వెనుకబడిన తరగతులకు విద్య, ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు సంబంధించి శాసనసభ రెండు వేర్వేరు బిల్లులను ఆమోదించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ కోరారు. తెలంగాణ శాసనసభలో ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఏఐఎంఐఎం, సీపీఐ నాయకుల బృందంతో కలిసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ మద్దతు కోసం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రధానమంత్రి కలుద్దామని ఈ రెండు బిల్లులపై శాసనసభలో చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి చేసిన ప్రతిపాదనపై అన్ని ప్రతిపక్షాలు అంగీకరించాయి. ఈ నేపథ్యంలో ఆ రెండు బిల్లులపై కేంద్ర ప్రభుత్వం మద్దతు కోరేందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి లేఖలో పేర్కొన్నారు.

# ప్రతిపక్షాలను మాట్లాడనివ్వడం లేదు : అక్బరుద్దీన్ ఓవైసీ

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిగా విఫలమైంది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. ప్రశ్నలు కూడా మార్చుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం. ఇది గాంధీ భవన్ కాదు.. అసెంబ్లీ అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అసెంబ్లీని అసెంబ్లీలా నడపండిగాంధీభవన్‌లాకాదు అని ఎమ్మెల్యే ఓవైసీ సూచించారు.

# నాలుగు రోజుల్లో పెరగనున్న ఎండల తీవ్రత

(మొదటి పేజీ తరువాయి)

అవకాశముందని తెలిపింది. కాగా, ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ మండలంలో ఆదివారం రాష్ట్రంలోనే అత్యధికంగా 42.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అదే జిల్లా కెరమరిలో 42.3, బెజ్జూరులో 42.1, రెబ్బెనలో 41.9, కౌటాలలో 41.8, తిర్యాణి, పెంచికలపేటలో 41.6, సిర్పూర్(టి), వాంకిడి మండలాల్లో 41.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సిరిసిల్ల, జగిత్యాల, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లోనూ 40 డిగ్రీలపైన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.



# రూ.6 వేల కోట్లతో 'రాజీవ్ యువ వికాసం'

(మొదటి పేజీ తరువాయి)

ఈ పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, పథకం ప్రధాన ఉద్దేశాలను విడమరిచి చెప్పారు. నైపుణ్యం ఉండీ ఉద్యోగం లభించని యువతకు ఈ పథకం కింద ప్రాధాన్యత కల్పించాలన్నారు. పారదర్శకంగా ఉండాలి, అర్హులు, నిజమైన నిరుద్యోగులకు మాత్రమే ప్రయోజనం చేకూరాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఉద్దేశించిన ఈ పథకం ముందు ముందు మరింత పటిష్టంగా అమలు చేస్తాం. అర్హులైన యువతీ యువకులను ఎంపిక చేయడానికి ప్రజా ప్రతినిధులు మండలాల వారిగా సమావేశాలు నిర్వహించుకోవాలి. ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 4 నుంచి 5 వేల మందికి ఉపాధి కల్పించ వచ్చన్నారు. ఈ పథకం ద్వారా అర్హత ఉన్న వారికి 50 వేల నుంచి 4 లక్షల వరకు సహాయం అందించవచ్చు. ఇవ్వగలిగిన చోట ఉద్యోగాలు ఇస్తున్నాం. అవకాశాలున్న చోట ఉపాధి కల్పిస్తున్నాం. నైపుణ్యాన్ని నేర్పించాల్సిన చోట వృత్తి నైపుణ్య శిక్షణనిస్తున్నాం అన్నారు. రాష్ట్రంలో 57 వేలకుపైగా ఉద్యోగాలు ఇవ్వడంలో ఎక్కడా చిన్న పొరపాటు జరక్కుండా పారదర్శకంగా భర్తీ చేశాం. 22 వేల మంది టీచర్ల ప్రమోషన్లు, 30 వేల టీచర్ల బదిలీల్లో ఎక్కడా చిన్న ఆరోపణ రాకుండా చర్యలు తీసుకున్నాం. ప్రభుత్వ శాఖల్లో ఏళ్ల తరబడి జరగని బదిలీల ప్రక్రియను పూర్తి చేశాం అన్నారు. రాష్ట్రంలో సమస్యలను ఒకటొకటిగా పరిష్కరించుకుంటూ వస్తున్నాం. గతంలో నచ్చితే నజరానా నచ్చకపోతే జురిమానా విధానం ఉండేది. కానీ ప్రజా ప్రభుత్వం అలాంటి విధానానికి స్వస్తి పలికి స్పష్టమైన, విధానపరమైన నిర్ణయాలతో పరిపాలనను ప్రక్షాళన చేస్తూ ఒక పారదర్శకమైన పరిపాలన అందిస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు.

# తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశాల్లో సభ దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాపరెడ్డి పేరును పెడుతున్నట్లు చెప్పారు. పేరు మార్చినంత మాత్రాన పొట్టి శ్రీరాములు త్యాగాలను తక్కువగా చూడటం లేదన్నారు. ఆయన ప్రాణత్యాగాలను మనం స్మరించుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ ఏపీలో కొనసాగుతోందన్నారు. తెలంగాణ వచ్చాక అనేక వర్సిటీలకు పేర్లు మార్చుకున్నామని చెప్పారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తులను స్మరించుకోవడం ఎంతో అవసరమన్నారు. తెలంగాణ వచ్చాక ఆర్టీసీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేర్లు మార్చుకున్నామని చెప్పారు. కొన్ని వర్సిటీలకు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు పేర్లు పెట్టుకున్నామని తెలిపారు. అదే ఒరవడిలో తెలుగు వర్సిటీ పేరును మారుస్తున్నామన్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయం ఒక వ్యక్తి కోసమో.. ఒక కులం కోసమో కాదన్నారు. సురవరం ప్రతాప్‌రెడ్డి తెలంగాణకు గొప్ప సేవ చేశారని గుర్తు చేశారు. నిజాంకు వ్యతిరేకంగా సురవరం ప్రతాప్‌రెడ్డి పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలు కలుషితమయ్యాయో నాయకుల ఆలోచనలు కలుషితమయ్యాయో తెలియడం లేదన్నారు. పొట్టి శ్రీరాములు చేసిన కృషిని ఎవరూ తక్కువగా చూడటంలేదని.. వారి ప్రాణత్యాగాన్ని గుర్తించి అందరూ స్మరించుకోవాలన్నారు. పరిపాలనలో భాగంగా కొన్ని పాలనా పరమైన నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన వారిని స్మరించుకుని వారి పేర్లు పెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన తరువాత గత పదేళ్లుగా ఈ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కొన్ని వర్గాలకు కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర పదవుల్లో ఉన్నవారు కూడా ఇలా చేయడం సమంజసం కాదన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకున్నామని.. ఇది ఎన్టీఆర్‌ను అగౌరవపరిచినట్టు కాదు అని తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీకి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టుకున్నామని చెప్పారు. వైఎస్ పేరుతో ఉన్న హార్టికల్చర్ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నామన్నారు. వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరును పెట్టుకున్నామన్నారు. ఇందులో భాగంగానే పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకున్నామని చెప్పారు. ఏపీలో ఆ పాత పేర్లతో కొనసాగుతున్న యూనివర్సిటీలకు తెలంగాణలో పేర్లు మార్చుకున్నామన్నారు. ఒకే పేరుతో రెండు యూనివర్సిటీలు ఉంటే పరిపాలనలో గందరగోళం ఉంటుందన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలకు, సంస్థలకు తెలంగాణ పేర్లు పెట్టుకుంటున్నామని వెల్లడించారు. అంతే కానీ వ్యక్తులను అగౌరవపరిచేందుకు కాదని క్లారిటీ ఇచ్చారు. విశాల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు బాధ్యతాయుత పదవుల్లో ఉన్నవారు కులాన్ని ఆపాదిస్తున్నారని మండిపడ్డారు. కుల, మత ప్రాతిపదికన విభజించి రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకుంటే అది తప్పని అన్నారు. గుజరాత్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరుతో ఉన్న స్టేడియం పేరు తొలగించి ప్రధాని మోదీ పేరు పెట్టారన్నారు. తాము అలాంటి తప్పిదాలు చేయలేదని.. చేయమని స్పష్టం చేశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టుకుందామన్నారు. చిత్తశుద్ధి ఉంటే కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్రం నుంచి అనుమతులు తీసుకురావాలని అన్నారు. బల్కంపేట నేచర్ క్యూర్ హాస్పిటల్‌కు రోశయ్య పేరు పెట్టుకుందామన్నారు. రోశయ్య సేవలను కీర్తించుకునేలా అక్కడ వారి విగ్రహాన్ని ఆవిష్కరించుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్

● అసెంబ్లీలో చర్చలో మంత్రి పొన్నం



**హైదరాబాద్, మార్చి 17(తెలుగు - వెలుగు):** బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్ అవుతుందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. బీసీ బిల్లుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా మాట్లాడిన ఆయన.. బ్యాక్ వర్డ్ క్లాస్ అంటే సమాజానికి బ్యాక్ బోన్ అని అన్నారు. బీసీ బిల్లును పక్కాగా రూపొందించామన్నారు పొన్నం. బీసీ బిల్లుపై 15 మంది మాట్లాడారు.. బీసీ బిల్లుపై సమగ్రంగా చర్చ జరిగిందన్నారు. బీసీ బిల్లుకు మతమపరమైన రంగు పూయొద్దన్నారు పొన్నం. బీసీ బిల్లుకు న్యాయపరమైన చిక్కులు రాకపోవచ్చన్నారు పొన్నం.బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లును అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. బడుగులకు అండగా నిలబడ్డ ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బడుగుల కోసం పార్టీలకు అతీతంగా ఒక్కటవడం అభినందనీయమని అన్నారు. 2017లో గత ప్రభుత్వం బీసీలకు 37శాతం రిజర్వేసన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిందని చెప్పారు. ఆ బిల్లును గవర్నర్ కాన్సెంట్ కోసం పంపిందని, గవర్నర్ రాష్ట్ర పతికి పంపారని తెలిపారు. దానిని ఉపసంహరించుకుంటూ.. కొత్త బిల్లును పంపుతున్నట్టు- సీఎం చెప్పారు. 50??? రిజర్వేషన్లు మించొద్దనే నిబంధన ఉందని, దానిపై పార్లమెంటు-లో రాజ్యాంగ సవరణ అవసరమని సీఎం అన్నారు. ఇందుకోసం మనందరం పార్టీలకు అతీతంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలుద్దామని సీఎం చెప్పారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ ప్రధాన మంత్రి అపాయింట్ మెంట్ ఇప్పించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. అదే విధంగా పార్లమెంటు-లో ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉండేందుకు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కూడా కలుద్దామని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ కోసం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రయత్నించాలని కోరారు.

# డీకే అరుణ ఇంట్లో చోరీపై దర్యాప్తు జరుగుతుంది

● సీసీ కెమెరాల ఫుటేజీ సాయంతో గుర్తించే ప్రయత్నాలు : డీసీపీ విజయ్ కుమార్

**హైదరాబాద్, మార్చి 17(తెలుగు - వెలుగు):** బీజేపీ ఎంపీ డీకే అరుణ ఇంట్లో చోరీ కేసు వ్యవహారానికి సంబంధించి వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ కీలక వివరాలు వెల్లడించారు. ఆదివారం తెల్లవారుజామున ఎంపీ డీకే అరుణ ఇంట్లోకి అగంతకుడు ప్రవేశించాడని.. ఈ కేసులో సైంటిఫిక్ ఎవిడెన్స్ ఉపయోగించి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు డీసీపీ తెలిపారు. సీపీ కెమెరా ఫుటేజీ ఆధారంగా నిందితుడిని గుర్తించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అయితే, ఇంట్లోకి చొరబడ్డ దొంగ.. ఎలాంటి వస్తువులు దొంగిలించలేదని డీసీపీ తెలిపారు. అసలు అగంతకుడు ఎందుకు వచ్చాడు అనే విషయంపై విచారణ చేస్తున్నామన్నారు. డీకే అరుణ ఇంటి వద్ద, పరిసర ప్రాంతాల్లో పోలీస్ గస్తీ పెంచుతామన్నారు. విచారణకు అవసరమైన వివరాలను డీకే అరుణ ఇచ్చారని డీసీపీ తెలిపారు. దర్యాప్తు కొనసాగుతోందని.. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని డీసీపీ విజయ్ కుమార్ చెప్పారు. అగంతకుడు ఇంట్లోకి చొరబడటంపై డీకే అరుణ పోలీసులకు కంప్లైంట్ ఇచ్చారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం నాడు డీకే అరుణ నివాసానికి జూబ్లీహిల్స్ పోలీసులు వచ్చారు. ఆమె ఇంటిని పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో ఉన్న సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అదేవిధంగా ఇంట్లో పని చేసే వర్కర్స్ స్టేట్‌మెంట్ నమోదు చేశారు. ఇక చోరీ వ్యవహారంపై డీకే అరుణ స్పందించారు. జరిగిన మ్యాటర్ అంతా చెప్పేశారు. తమ ఇంట్లోకి ఓ అగంతకుడు ప్రవేశించి అలజడి సృష్టించాడని డీకే అరుణ చెప్పారు. వచ్చిన వ్యక్తి ఇంట్లో ఒక్క వస్తువు కూడా తీసుకుపోలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు కాల్ చేసి మాట్లాడారని ఎంపీ చెప్పారు. తాను 30 ఏళ్లుగా జూబ్లీహిల్స్‌లోనే నివాసం ఉంటున్నానని.. కానీ, ఎప్పుడూ ఇలా జరుగలేదన్నారు. తమకు భద్రత కల్పించాలని సీఎంను కోరినట్లు డీకే అరుణ తెలిపారు. అగంతకుడు రోడ్ నెంబర్ 45లో నుండి తమ ఇంటి వెనుక వైపు నుండి ఎంటర్ అయినట్లు ఎంపీ తెలిపారు. ఉదయం 3.28 గంటలకు ఇంట్లోకి ప్రవేశించి ఇల్లు మొత్తం తిరిగినట్లు ఆమె చెప్పారు. కొన్ని కెమెరాలు ఆఫ్ చేసి, గంటన్నర పైగా ఇల్లు మొత్తం తిరిగాడని తెలిపారు. సీసీఫుటేజీ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని.. ఇంట్లోకి అగంతకుడు వచ్చిన సమయంలో తమ మనమరాలు ఇంట్లోనే ఉందన్నారు. అగంతుకుడుని చూసి గట్టిగా అరిచి ఉంటే, అమ్మాయిపైన ఏదైనా దారుణానికి ఒడిగట్టి ఉంటే ఏంటి పరిస్థితి అనే భయంలో తామున్నామని ఆందోళన వ్యక్తం చేశారు.

# తెలంగాణలో పిచ్చిడి చేతిలో రాయిలా పాలన

(మొదటి పేజీ తరువాయి)

డబ్బులు పంపే పనిలో రేవంత్ బిజీ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, కాంగ్రెస్ నేతల రహస్య సమావేశాలపై రాజాసింగ్ చేసిన కామెంట్స్‌ను ఎందుకు ఖండించటం లేదని ప్రశ్నించారు. రాజాసింగ్‌ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా అని అడిగారు. సోషల్ మీడియా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యవస్థ అని.. అమెరికాలో ఉన్నవాడు కామెంట్ పెడితే.. ఎలా శిక్షిస్తారు? రేవంత్ చెప్పాలన్నారు. సాగర్ సొసైటీలో ఎంత సమయం గడిపేవాడో కూడా తెలుసన్నారు. ఇప్పటకీ సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ.. ఉదయ 5 గంటలకు మైహోం బూజాకు రేవంత్ రెడ్డి వెళ్తున్నారన్నారు. బీజేపీ నేతల బాగోతాలు కూడా తన దగ్గర ఉన్నాయన్నారు. పదేళ్ళు అధికారంలోకి ఉన్న తమకు ఎవరు ఎంటో అన్నీ తెలుసన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఆందోళన అవుతుంటే.. రాహుల్ గాంధీ ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు.ఫార్ములా ఈరేసింగ్ కేసును రేవంత్ వదిలిపెట్టినా తాను వదిలిపెట్టేది లేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక.. ఈ రేసింగ్ ఏకపక్ష రద్దుపై విచారణ జరుపుతామన్నారు. ఒలంపిక్స్ నిర్వహణపై ఎంత ఖర్చు అవుతందో రేవంత్‌కు తెలుసా అని అన్నారు. రాష్ట్రాన్ని క్యాన్సర్ రోగితో పోల్చిన సన్నాసికి ఒలంపిక్స్ కావాలా అంటూ మండిపడ్డారు. ఎంఐఎం విషయంలో తాము కూడా తప్పు చేశామన్నారు. ఎంఐఎంకు ఉన్న సంఖ్యా బలమెంత? అక్బరుద్దీన్‌కు ఇస్తోన్న సమయం ఎంత అని ప్రశ్నించారు. అక్బర్ స్పీచ్‌ను పది నిమిషాల్లో క్లోజ్ చేయాలన్నారు. మళ్ళీ అధికారంలోకి వచ్చి... ఈసారి తామేంటో ఎంఐఎంకు చూపిస్తామని హెచ్చరించారు. పదేళ్ళు అధికారంలో ఉండగా.. అక్బరుద్దీన్ తీరును గమనించినట్లు తెలిపారు. అలగటం.. ఏదొక పని చేపించుకోవటం ఆయన నైజమన్నారు. వాళ్ళ పని అయిపోయిందని కాంగ్రెస్ సీనియర్ నేతలే చెప్తున్నారన్నారు. ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ అని.. మంత్రులే చెప్తున్నారన్నారు. అందాల పోటీలు పెట్టి.. ఏం సాధించాలనుకుంటున్నారో రేవంత్ చెప్పాలన్నారు. రైతులకు ఇవ్వటానికి లేని డబ్బులు.. అందాల పోటీలకు ఎక్కడవి అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహిస్తే ఎలా తప్పు అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# డీ లిటిటేషన్‌పై ఉమ్మడి పోరు

● కలసికట్టుగా ముందుకు సాగాలని నిర్ణయం ● అఖిలపక్ష భేటీలో ప్రభుత్వం వెల్లడి ● సమావేశానికి బిజెపి, బిఆర్ఎస్ దూరం

**హైదరాబాద్, మార్చి 17(తెలుగు - వెలుగు):** డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా కేంద్రంపై పోరుకు దక్షిణాది రాష్ట్రాలు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే తమిళనాడు కేంద్రంలోని మోడీ సర్కార్‌పై యుద్ధం ప్రకటించింది. డీలిమిటేషన్ విషయంలో తమిళనాడు బాటలోనే తెలంగాణ వెళ్తోంది. ఈ క్రమంలోనే నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని అన్ని పార్టీలను ఏకంగా చేసేందుకు కాంగ్రెస్ పావులు కదుపుతోంది. ఈ మేరకు కాంగ్రెస్ సోమవారం అఖిల పక్ష సమావేశం నిర్వహించింది.డిప్యూటీ- సీఎం భట్టి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్‌లో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్, బీజేపీ దూరంగా ఉన్నాయి. ఈ రెండు పార్టీ తరుఫున ఎవరూ సమావేశానికి హాజరు కాలేదు. సీపీఐ, సీపీఎం, ఎంఐఎం ప్రతినిధులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సంధ్భరంగా డీలిమిటేషన్‌పై చర్చించారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణా భారత్‌కు జరిగే అన్యాయం.. ఈ విషయంలో కేంద్రంపై ఏ విధంగా ఒత్తిడి తీసుకురావాలనే అంశాలపై ప్రధానంగా చర్చ చేసినట్లు తెలిసింది. ఈ సమావేశం అనంతరం జానారెడ్డి మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీలిమిటెషన్‌పై ఉన్న ఆందోళనను అన్ని పార్టీలతో చర్చించి అభిప్రాయాలు తెలుసుకున్నామని అన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీకి డిలిమిటేషన్ పై చిత్తశుద్ధి లేదని మీడియాతో జరిగిన చిట్ చాట్ లో బీఆర్ఎస్ నేతలు మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ మాట్లాడుతూ.. అన్నారు. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ వైఖరి ఎంటో చెప్పలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి కేంద్రంలో అధికారం లేదు.. అధికారంలో ఉన్న బీజేపీకి మేము డీ లిమిటేషన్ పై చెప్పాల్సింది గట్టిగా చెప్తాం.. ఇవాల్టి అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టారో స్పష్టత లేదని వారు పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న వివక్ష, అన్యాయంపై మేము ఎప్పటి నుంచో పోరాటం చేస్తున్నామని హరీష్ రావు, కేటీఆర్ తెలిపారు. ఇక, దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కంటే ముందే మేము గొంతు ఎత్తామని కేటీ-ఆర్, హరీష్ రావు చెప్పుకొచ్చారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన పాలసీపై కేంద్రానికి మేము చెప్తామని తెలిపారు. అలాగే, ఈ నెల 22వ తేదీన తమిళనాడులో జరిగే దక్షిణాది రాష్ట్రాల జేపీసీ సమావేశంకు మా ప్రతినిధుల బృందం హాజరవుతుందని వెల్లడించారు.



## విగ్రహా ప్రతిష్ట మహోత్సవంలో సత్తి దంపతులు

**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి) :** అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం ఊలపల్లి శెట్టిబలిజపేట (పెద్దగూడెం) లో 32 అడుగుల ఎత్తున ఏర్పాటు చేసిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించగా సోమవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి),అనసూరి రాంబాబు, నరాల రాంబాబు,తొండాపు కాశీ విశ్వనాథ్ రెడ్డి,మల్లంపూడి రాంబాబు, కర్రి నర్సిరెడ్డి, రాయుడు సత్తిబాబు, అనుసూరి సాయి,రాళ్లపల్లి నూకరాజు, వైసిపి నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాస్



**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి మార్చ్ : 17బంట్వారం:**బంట్వారంలో సోమవారం రోజు ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ కార్యక్రమం ఎంపీడీవో రాములు , ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు ,ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ,డి ఆర్ డి ఓ ,శ్రీనివాస్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో అవినీతి జరగకుండా, జరిగిన అవినీతిని వెలికి తీసేందుకే సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల, ఫీల్డ్ అసిస్టెంట్లు. టెక్నికల్.అసిస్టెంట్లు. ఆడిటింగ్ బృందం. తదితరులు పాల్గొనరు

## సంగారెడ్డి జిల్లా రైతు సంఘం మహాసభలను విజయం చేయాలి






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట ...తెలంగాణ రైతు సంఘం సంగారెడ్డి జిల్లా మహాసభలను ఈనెల 24 తేదీన సదాశివపేటలో జరుపుటకు సంఘం నిర్ణయించింది జరిగిందని తెలంగాణ రైతు రాష్ట్ర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభు లింగం గౌడ్ ఈరోజు సదాశివపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలోప్రకటించారు ఇట్టి కార్యక్రమానికి అధ్యక్షత సంగారెడ్డి జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె విష్ణు వర్ధన్ రెడ్డి అధ్యక్ష వహించారు ఈ నెల 24 జరిగే జిల్లా మహాసభలకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో రైతులు విద్య వేత్తలు యువకులు మహిళా రైతులు పాల్గొని మహా సభాను జయప్రదం చేయాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షఫీ అహ్మద్ తాజుద్దీన్ పాల్గొన్నారుద

## సారా విక్రయిస్తున్న మహిళ అరెస్టు

**తెలుగు – వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి మండలం పేరా రామచంద్రపురంకు చెందిన సీత అనే మహిళ సారా విక్రయిస్తుండగా దాడి చేసి అరెస్టు చేసినట్లు ఎస్ఐ శ్రీను నాయక్ తెలిపారు.సోమవారం ఎస్ఐ ఎల్ శ్రీను నాయక్ మాట్లాడుతూ సారా విక్రయిస్తున్నట్టు సమాచారం అందడంతో రైడ్ చేసి 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని సీతపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చగా 14 రోజులు రిమాండ్ విదించినట్లు చెప్పారు.



## ప్రతిష్టా మహోత్సవం సంపూర్ణం





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశిపేట మండలం నాగులపల్లి గ్రామంలోని శ్రీ బసవన్న దేవాలయంలో మూడు రోజులపాటు నిర్వహించినటువంటి ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా శ్రీ గణపతి, పార్వతీదేవి, జంట నాగులు, ధ్వజస్తంభ,శిఖర, విగ్రహాలకు జలాధివాసము ,ధాన్యాధివాసం ఫల పుష్పాదివాసము, రాజోపచారాలు నిర్వహించి మూడో రోజు షతస్థల బ్రహ్మ 108 శ్రీ శ్రీ శ్రీ శివయోగి శివచార్య మహాస్వామి వారి కరకమలములచే యంత్ర ప్రతిష్ట విగ్రహ ప్రాణ ప్రతిష్ట, నిర్వహించడం జరిగిందని ఆలయ జంగం దత్తు స్వామి అన్నారు. ఈ మహోత్సవంలో భాగంగా షతస్థల బ్రహ్మ 108 శ్రీ శ్రీ శ్రీ శివ యోగి శివాచార్య మహాస్వామి వారికి లక్ష బిల్వార్చన కార్యక్రమం నిర్వహించినట్లు ప్రతిష్టా పర్యవేక్షకులు జంగం మహేష్ స్వామి అన్నారు.ప్రతిష్ట మరియు లక్ష బిల్వర్చన కార్యక్రమంలో అశేషమైన భక్తులు పాల్గొని స్వామి గారికి పత్ర పుష్పాలు సమర్పించి మహా మంగళహారతి స్వీకరించి మహాప్రసాద్ స్వీకరించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ స్వామి, విజయ్ స్వామి,ఓంకార్ స్వామి, నాగా భూషణం స్వామి, మరియు భక్తులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 54 దరఖాస్తులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** జిల్లాలో వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలి. కలెక్టరేట్కు వచ్చే ప్రజలకు తాగునీటి సౌకర్యం ఏర్పాటు.మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించాలి. ఈ వేసవిలో జిల్లాలోని వివిధ గ్రామాలలో తాగునీటి సమస్య తరలిత్తకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 54 మంది వివిధ సమస్యలపై దరఖాస్తులను అధికారులకు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం ముగిసిన తర్వాత కలెక్టర్ అధికారుల నిర్దేశించి మాట్లాడారు. గ్రామస్థాయిలో చేతి పంపులు, పబ్లిక్ వాటర్ సప్లై సిస్టం , మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యతను నిరంతరం పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు శుద్ధమైన తాగునీరు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటిని అధికారులు నిరంతరం పరీక్షలు నిర్వహించాలన్నారు. పంచాయితీ రాజ్ అధికారులు, మునిసిపల్ అధికారులు, అధికారులు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా భూగర్భ జలాల అడుగంటి తాగునీటి సమస్య ఏర్పడితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ కు వివిధ సమస్యలపై వచ్చేప్రజలకు వేసవి తాపానికి ఇబ్బంది పడకుండా స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కలెక్టరేట్ ప్రాంగణంలో అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, డి ఆర్ ఓ పద్మజ రాణి, జడ్పీసీఈఓ జానకి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డైలీ వేజ్ వర్కర్లను ప్రభుత్వం పర్మినెంట్ చేయాలి

- జీవో నెంబర్ 64ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి
- జిల్లా కలెక్టర్ కనీస వేతనాల గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలి
- సమాన పనికి సమాన వేతనం అందించాలి
- కార్మికుల వేతనాలు ఒక్క పైసా తగ్గిన సమ్మెను మరింత ఉధృతం చేస్తాం
- కార్మికులకు నెల నెలా వేతనాలు చెల్లించాలి
- కామేపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల వద్ద నిర్వహిస్తున్న డైలీ వెజ్ వర్కర్స్ సమ్మెలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ










**తెలుగు వెలుగు,కామేపల్లి :** ఏళ్ల తరబడి వెట్టిచాకిరి చేస్తున్నా తమ ఉద్యోగాలకు భద్రత కల్పించడం లేదంటూ దీక్ష చేపట్టిన గిరిజన ఆశ్రమ పాఠశాలల డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు.సోమవారం కామేపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలవద్ద నిర్వహిస్తున్న డైలీ వేజ్ వర్కర్ల సమ్మెలో వారు పాల్గొని ప్రసంగించారు.జిల్లా కలెక్టర్ కనీస వేతనాల గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని అన్నారు.జీవో నెంబర్ 64 ను వెంటనే రద్దు చేయాలని కోరారు.కార్మికుల వేతనాలు ఒక్క పైసా తగ్గిన సమ్మెను మరింత ఉధృతం చేస్తామని వారు డిమాండ్ చేశారు.జీవో నెంబర్ 64 అమలు చేస్తే డైలీ వేజ్ వర్కర్ల జీతం రూ.26,220 నుండి రూ.11,770 వరకు తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎక్కడైనా ప్రభుత్వాలు జీతాలు పెంచాలి గాని జీతాలు తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు.ప్రస్తుతం ఉన్న జీతాన్ని యధావిధిగా అమలు చేయాలని లేదంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోకామేపల్లి మండల సిఐటియు నాయకులు ఏర్పుల శాంతయ్య, బాబు,అనంత రాములు,భావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్స్‌కు ఫిక్స్ వేతనం రూ.18000 లు ఇవ్వాలి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేటలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలిCITU ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా వినతి పత్రం. CITU జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్పెరిగిన ధరలకు అనుగుణంగా ఆశా వర్కర్స్ కు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలను ఇవ్వాలని, అనేక సంవత్సరాలు నుంచి పనిచేస్తున్న ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని ఆశ వర్కర్ల పైన పని భారం తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశా వర్కర్స్ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని CITU జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సదాశివపేట స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు ఆశా వర్కర్స్ ధర్నా నిర్వహించి తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశా వర్కర్స్ కు వేతనాలు పెంచుతామని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తిస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడిచిపోయిన వారి గురించి మాట్లాడకపోవడం దుర్మార్గమన్నారు పెరిగిన ధరలకు అనుగుణంగా ఫిక్స్ వెతకం 18000 ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, చాలీచాలని జీతాలతో అధునపు పని భారంతో పని ఒత్తిడితో తీవ్రమైన సమస్యలు ఆశా వర్కర్స్ ఎదుర్కొంటున్నారు . గతంలో సమ్మె చేసినప్పుడు సమ్మె సందర్భంగా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన అవి ఇంతవరకు పరిష్కారం చేయలేదు. పారితోషకం పేరుతో ఆశా వర్కర్లను వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు ఆదివారంగానే పండగపూట సెలవులు ఇవ్వాలి. రాష్ట్ర ప్రభుత్వం ఈ అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్లో ఆశా వర్కర్స్ కు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని యెడల రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు యశోద లావణ్య స్వరూప, మాధవి యాదమ్మ శ్రీవాణి స్వప్న అనసూయ బాలామణి మంజుల మల్లేశ్వరి నాగరాణి కవిత తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్కు కృతజ్ఞతలు తెలిపిన పాలిటెక్నిక్ విద్యార్థినిలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** కళాశాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు కేటాయించడం పట్ల హర్షం. సంగారెడ్డి పాలిటెక్నిక్ కళాశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులు కేటాయించినందుకు విద్యార్థులు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ను, సంగారెడ్డి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి .పి. జానకి దేవి, ఆధ్వర్యంలో విద్యార్థులు కలిసి అభినందనలు తెలిపారు. సిఎస్ఆర్ నిధులతో కళాశాలలో సిసి రోడ్డు నిర్మాణం, తాగునీటి సౌకర్యానికి ఆర్వో ప్లాంట్ నిర్వహణ, అభివృద్ధికి నిధులు ఇచ్చినందుకు విద్యార్థులు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూకళాశాల లో మౌలిక వసతులు ఏర్పాటు తో మెరుగైన విద్యా వాతావరణాన్ని అందిస్తాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు ప్రయోజనకరమైన ప్రతి అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకుని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి, ఈఈ, ఈ సెక్షన్ వి. ఇందిరా ప్రియదర్శిని. జనరల్ సెక్షన్ హెచ్ ఓ డి .ఎస్ ఎన్ పద్మావతి .ఈసీ సెక్షన్ ఇంచార్జ్ హెచ్ ఓ డి. విద్యాసాగర్ . డిపార్ట్మెంట్ మరియు. హాస్టల్ ఇన్చార్జి. %దీ%.శ్రీనివాస్ గౌడ్.%వీ%. జగదీశ్వర్, విద్యార్థిణిలు పాల్గొన్నారు.

## పండితాపురం సంత వేలం @ రూ.2,42,30,000

- కాంట్రాక్టర్ల మధ్య హోరా హోరీగా పోటీ
- సంతను కైవాసం చేసుకున్న భూక్య వీరన్న
- రికార్డ్ స్థాయిలో సంత వేలం





**తెలుగు వెలుగు,కామేపల్లి:**కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పంచాయతీ, పండితాపురంలో శ్రీ కృష్ణ ప్రసాద్ పశువుల సంత బహిరంగ వేలం రికార్డ్ స్థాయి పలికింది.సోమవారం సంత ఆవరణంలో కామేపల్లి ఎంపీడీవో జి.రవీందర్ అధ్యక్షతన 2025–26 ఆర్థిక సంవత్సరానికి బహిరంగ వేలం నిర్వహించగా భూక్య వీరన్న,బోడ శ్రీనివాస్ అనే కాంట్రాక్టర్లు పోటాపోటీగా వేలం పాడారు.ప్రభుత్వ మద్దతు ధర రూ.2,35,70,000 కాగా భూక్యా వీరన్న రూ. 2,42,30,000 వేలం పాడి సంత కౌలును కైవసం చేసుకున్నాడు.సంత వేలాన్ని దక్కించుకున్న వీరన్న వెంటనే మూడో వంతు సొమ్మును చెల్లించారు.ఈ కార్యక్రమంలోంమ్ డిఎల్పిఓ రాంబాబు, కామేపల్లి ఎంపీడీవో జి.రవీందర్, ఎంపీఓ పి.ప్రభాకర్ రెడ్డి,ఏన్కూర్, తిరుమలాయపాలెం,సింగరేణి మండలాల అధికారులు జీవి. నారాయణ,రవీంద్ర ప్రసాద్, పంచాయతి కార్యదర్శులు శంకర్, ఎండి.ఫజల్,జి. నెహ్రూ, వెంకటేశ్వర్లు,నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కారేపల్లి సిఐ బి.తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో కామేపల్లి ఎస్ఐ బి.సాయికుమార్నేతృత్వంలో సంత వేలం పాట పరిసరాలలో 144 సెక్షన్ అమలుపరిచి కట్టు దిట్టమైన భద్రత నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్లో 15% విద్యా వ్యవస్థ శాఖకు కేటాయించాలి

**• జె. ఏ. సి. ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర సదస్సులో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు ,బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీస్ జె. ఏ. సి. చైర్మన్ బేరి రామచంద్ర యాదవ్.**





కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటానికి అనేక వాగ్దానాలు చేసింది .అందులో ముఖ్యంగా విద్యా వ్యవస్థకు బడ్జెట్లో 15% కేటాయిస్తామని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఆరు గ్యారంటీలు మరియు బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందిస్తామని వాగ్దానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కుల ప్రకారం విద్యా హక్కుల చట్టం ప్రకారం 14 సంవత్సరాలు వయసు వరకు బాలబాలికలకు అందరికీ నాణ్యమైన ఉచిత విద్య బోధించే బాధ్యత ప్రభుత్వానిదే. ఎందుకో మరి కాలానుగుణంగా 2001 నుండి పాఠశాల విద్యా వ్యవస్థ నిర్వీర్యం కావడం సోచనియం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సరియైన వ్యవస్థ పాఠశాలలు క్రీడా ప్రాంగణాలు బోధించే ఉపాధ్యాయులు లేక నాణ్యత విద్య లేక గ్రామీణ ప్రాంత ప్రజలు కూడా తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్పించడం జరిగుతుంది. పేదరికంలో ఉన్న ఈ సమాజంలో అట్టడుగున ఉన్నా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీస్ ప్రజలు చాలావరకు విద్యకు దూరం కావడం జరుగుతుంది ముఖ్యంగా బాలికలు సరియైనవసతులు లేక బాలికలకు మూత్రశాలలు బాత్రూం లాంటివి లేక ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారికి విద్యా విషయంలో మెమొరండం కూడా సమర్పించడం జరిగింది. బడ్జెట్లో కేటాయించడం కొంత జరిగిన ఆ బడ్జెట్ను పూర్తిస్థాయిలో అమలుపరచకుండా ఖర్చు చేయకుండా ఇతర శాఖలకు బదిలీ చేయడం జరుగుతుంది. పోలీసు వ్యవస్థ తర్వాత విద్యా వ్యవస్థను ఉపాధ్యాయ ఆధ్యాత్మిక వర్గం ఇతర ఉద్యోగ వర్గం ఎన్నికల నుండి అన్ని పనులకు ప్రభుత్వం వాడుకుంటుంది. విద్యా వ్యవస్థ కుంటు పడటానికి మరొక కారణం ఇబ్బందిగా పాఠశాలలను స్థాపించుకోమని లైసెన్స్ ప్రైవేటు వ్యాపారులకు కేటాయిస్తూ పేదలకు చదువుకు దూరం చేయడం జరుగుతుంది. హైదరాబాద్ వరంగల్ నిజాంబాద్ ముఖ్యంగా పట్టణాల్లో అరవై ఐదు శాతం విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలోనే చదువుకోవడం జరుగుతుంది ప్రభుత్వం రోజురోజుకూడా ఈ విద్యా వ్యవస్థను ప్రైవేట్ పరం చేస్తున్నటే కనబడుతుంది పౌర సమాజం కు రాజ్యాంగం ప్రకారం ప్రాథమిక విద్య ఉన్నత విద్య విడదీసి పేదలకు ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు విద్య అందించే బాధ్యత ప్రభుత్వానిదే బాధ్యత. సుమారుగా 22 వేల పాఠశాల లు తెలంగాణ రాష్ట్రంలో అంచెలంచెలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఇప్పటివరకు వరకు మూతపడిన పాఠశాలలు మూతపడుతూనే ఉన్నాయి. రాష్ట్రం అభివృద్ధి చెందిందని ఎంత డెవలప్మెంట్ జరిగినా విద్యావ్యవస్థ నిర్వీర్యమైందని చెప్పక తప్పదు. విద్య పట్టణాల్లోనే జరుగుతుంది పల్లెలు సున్న. పల్లెల్లో ఒక్క విద్యా ఏ కాకుండా వైద్యం ఉపాధి ఉద్యోగం బ్రతుకుతెరువు కోసం కూలీలందరూ పేదలందరూ పట్టణాల బాట పడుతున్నారు పట్టణాలు క్రిక్కిరిసి మురికివాడలో కూడ సౌకర్యాలు లేక ప్రాథమిక పాఠశాలలు లేక పేదలు హైదరాబాద్ పట్టణంలో కూడా నిరాక్షర రాశులుగా మిగులుతున్నారు లెక్కలు మాత్రం గ్రామీణ ప్రాంతం నుండి హైదరాబాద్ వరకు 60 శాతం అక్షర రాశత అని ఏదో తప్పుడు లెక్కలు చూపిం చేసి అందరికీ విద్య అని నినాదాలు ఇస్తుంటారు. ఆర్ కృష్ణయా ద్వారా ఎన్నో పోరాటాలు చేయడం అందరికి తెలుసు ప్రాథమిక విద్య నిర్వీర్యం అవుతుందని గ్రామీణ ప్రాంతం నుండి పట్టణం వరకు విద్యకు 15% బడ్జెట్ నిధులు కేటాయించాలని కూడా సమర్పించడం జరిగింది అనేక సంఘాలు పేదల కోసం సిఆర్పిఎఫ్ డిబిఎఫ్ ఎంబీఎఫ్ ప్రొటెక్షన్ ఫర్ చైల్డ్ఎడుకేషన్ అనేక సంఘాలు కమ్యూనిస్టు పార్టీలు ఎంత మొత్తుకున్నా హాస్టల్ ఏర్పాటుచేసి సౌకర్యాలు కల్పించి పేదలకు విద్య వసతులు కల్పించి విద్య ప్రమాణాలు పెంచాలని ఎన్నోసార్లు కోరాం.ప్రభుత్వం చేవికి ఎక్కడం లేదు. పాఠశాల ముఖ్యంగా ప్రాథమిక విద్య కుంటుపడి వేరు గా ప్రైవేటు పాఠశాలలు ఎక్కువవుతుంటే ఉన్నత విద్య కూడా పేదవారికిఅందని ద్రాక్ష పండులా మారింది. ఉన్నత విద్యలో కూడా స్కాలర్షిప్లు సమయానికి ఇవ్వక సరైన సదుపాయాలు కల్పించక బడ్జెట్లో నిధులు కేటాయించక విద్యావ్యవస్థ అభాసిపాలవుతుంది. విద్యారంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మరియు ఆఫీస్ ఉద్యోగులు కూడా ఇతర పనులకు ప్రభుత్వం వినియోగించడం గమనారహంవిద్య ప్రాథమిక హక్కు కాబట్టి 15% నిధులు కేటాయించాలి కేటాయించడమే కాకుండా పూర్తిగా ఖర్చు చేసి నిర్వీర్యమైన ఈ విద్యా వ్యవస్థను పునరుజీవం చేయాలని జె. ఎ. సి.తరపున ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనేకమంది పెద్దలు తమ తమ ప్రసంగంలో విద్య గురించి మాట్లాడారు మరియు ప్రభుత్వానికి మెమొరండం కూడా సమర్పించడం జరిగింది. 2025 2026 బడ్జెట్లో 15% బడ్జెట్ కేటాయించి పూర్తి స్థాయిలో ఖర్చు చేయాలని గత సంవత్సరం 50% కూడా విద్యకు ఖర్చు చేయలేదని కేటాయింపు బడ్జెట్ ఏమీ లాభం అని పేదలు వాపోతున్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చదివించడానికి బాధపడుతున్నారు వారి ఆత్మ విశ్వాసం సన్నగిల్లింది. ప్రైవేటు పాఠశాలలు ఫుల్లుగా ఉంటే ప్రభుత్వ పాఠశాలలో నిలు గా ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలో బోధన గురించి మాట్లాడితే ప్రైవేట్ పాఠశాలలే నయం అనిపిస్తుంది కానీ పేదలు ఫీజు కట్టలేక అప్పుల పాలవుతున్నారు ఇప్పుడు కొత్త నినాదం వచ్చింది అప్పుల పాలయింది కాబట్టి జీతాలు కూడా టైం పీయలేకపోతున్నాను అంటే ప్రభుత్వ ఉద్యోగస్తులు కూడా తిరుగుబాటుకు రెడీ అవుతున్నారు ఎమ్మెల్యేలకు ఎంపీలకు లక్షల కొద్ది జీతాలు అందరికీ కోట్ల.... ఖర్చులు విద్యావ్యవస్థకు డబ్బులు లేవా... లక్షల జీతాలు ఉంటే మీరిచ్చే బోటాబోటి బడ్జెట్ కేటాయి ంపు ఖర్చు జీతాలకే సరిపోతున్నది. తప్పకుండా 15% విద్యా వ్యవస్థకు నిధులు కేటాయించి పూర్తిస్థాయిలో ఖర్చు చేయాలని జే .ఎ.సీ. తరపున అందరు కోరడం జరిగింది పట్టణాల్లో 65 శాతం పల్లెల్లో 55% విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నారు ప్రాథమిక పాఠశాలల్లో కేవలం 35 నుండి 45 శాతం బాలబాలికలు ప్రభుత్వపాఠశాలలో చదువుతు న్నారు.ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక ఉన్నత విద్య పేదలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని 15% బడ్జెట్లో విద్యకు కేటాయింపులు జరిగి చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్ నిధులు మరియు అభిమానులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## వరకట్నం వేధింపులకు వివాహిత ఆత్మహత్య







**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి మార్చి 17:** వరకట్నం వేధింపులకు వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని భీమ్రా గ్రామంలో సోమవారం రోజున చోటుచేసుకుంది. ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.భీమ్రా గ్రామానికి చెందిన బోండ్ల పండరి రెడ్డి 2022 సంవత్సరంలో నాగన్ పల్లి గ్రామానికి చెందిన పోగుల మహేశ్వరి(22)కి వివాహం జరిగింది. గత కొంతకాలంగా బోండ్ల పండరి రెడ్డి తన భార్యకు వరకట్నం వేధింపులకు గురి చెయ్యగా పలు సందర్భాల్లో గ్రామస్తులు వారిని సముదాయించిన కూడా వారి తీరు మారకపోవడంతో మహేశ్వరి మనస్థాపం చెంది సోమవారం ఉదయం 6 గంటల సమయంలో ఇంట్లో ఉన్నా దులానికి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.దీంతో కుటుంబీకుల ఫిర్యాదుతో నారాయణఖేడ్ డిఎస్పి వెంకట్ రెడ్డి, ఎస్ఐ విజయ్ కుమార్ సంఘటన స్థలాన్ని సందర్శించి వరకట్నం వేధింపులకు గురిచేసిన భర్త బోండ్ల పండరి రెడ్డి, మృతురాలి మామ గంగారెడ్డి, బావ బసిరెడ్డిలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మహిళా మృతిపై గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. అనంతరం ఎమ్మార్వో ఆధ్వర్యంలో డి.ఎస్.పి శవపంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## ఘనంగా మాస్టర్ మైండ్ స్కూల్లో మొదటి వార్షికోత్సవ వేడుకలు



**తెలుగు వెలుగు మార్చ్ 17శంకర్ పల్లి:** పట్టణంలోని మాస్టర్ మైండ్ స్కూల్లో మొదటి వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు పలువురుని అలరించాయి, ఈ కార్యక్రమాకి ముఖ్యఅతిథిలుగా శుభరాంభ, మాస్టర్ మైండ్ చైర్మన్ రాజు సంఘాని, శంకర్ పల్లి ఎంఈవో అక్బర్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ మాస్టర్ మైండ్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు పాటలతో పాటు పలు సంస్కృతిగా సామాజిక పద్ధతులు ఏర్పడడం జరుగుతుందని అన్నారు, విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులు చేస్తున్న సంస్కృత కార్యక్రమాలు చూసి ఆనందం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో మాస్టర్ మైండ్ స్కూల్ డైరెక్టర్లు డాక్టర్ ఏ నాగరాజు, ఎన్వి రమణ, శ్రీధర్, ప్రసన్న, గంగాభారతి, సురేష్ కుమార్, శంకర్ పల్లి మాస్టర్ మైండ్ ప్రిన్సిపాల్ ఉషారాణి, అకౌంటెంట్ అలేఖ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థునిలు పాల్గొన్నారు, వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు

## శంకర్పల్లి మున్సిపల్లో నూతనంగా ఎం.వి.ఆర్ డిజిటల్ ప్రారంభం చేసిన ఎమ్మెల్యే కాల యాదయ్య



**తెలుగు వెలుగు శంకరపల్లి:** శంకర్ పల్లి లోని నూతనంగా ఎం.వి.ఆర్ డిజిటల్ ప్రారంభించడం జరిగింది ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని రకాల శుభకార్యాలకు రాజకీయ పెక్సీలు మరియు షాపింగ్ ఫ్లెక్సీలు అన్ని విధాల ప్రజలకు అందుబాటు ధరలకు ఉంటాయని షాప్ యజమాని వెంకటేష్ ముద్రాజ్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్య శంకర్పల్లి సాత ప్రవీణ్ కుమార్ గోపాల్ రెడ్డి పాండురంగ రెడ్డి రాజేశ్వర్ గౌడ్ భాస్కర్ రెడ్డి నాయుడు కుమార్ రాఘవేందర్ రామకృష్ణారెడ్డిముదిరాజ్ సంఘం అధ్యక్షులు మరియు నాయకులు



## తడ్కల్ మండల సాధన ఏజెండతోనే ప్రజల్లోకి వెళ్తాం: తడ్కల్ మండల సాధన సమితి సభ్యులు.రాజ్ కుమార్ పాటిల్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి మార్చి 17:** త్వరలో స్థానిక ఎన్నికల నగారా మోగనుంది కావున తడ్కల్ మండల సమితి సభ్యులు 15 గ్రామాల్లో పోటీ చేయాల్సిన అవసరం ఉంది మన గ్రామ స్థాయిలో సర్పంచ్. ఎంపీటీసీ. సొసైటీ మెంబర్ గా ఏన్నుకుంటేనే తడ్కల్ మండలం ఎర్పాటుకు అడుగులు వేస్తాం ప్రజల్లో బలంగా మన గళం వినిపించాలి అంటే మనం పోటీ చేయాల్సిందే యువత ముందుకు వస్తేనే మన గ్రామాలు అభివృద్ధి చేసుకుంటాం కావున పోటికి సిద్ధంగా ఉండాలి అని తడ్కల్ మండల సాధన సమితి సభ్యులు రాజ్ కుమార్ అన్నారు. తడ్కల్ మండల కేంద్రము కోరకు ఎంతో శ్రమ చేసారు సమితి సభ్యులు 2016లో కానీ 2022 లో తడ్కల్ మండల కేంద్రము గా ఎర్పాటు చేయాలి అని 2016లో 5 రోజులు ఆమరణ దీక్షలు చేశాం 2022లో రిలే నిరాహారదీక్షలు 52 రోజుల పాటు చేశాము అక్రమంగా మాపై కేసులు పెట్టారు ఆ రోజు ప్రభుత్వంలో బిఆర్ఎస్ పార్టీ అధికారం లో ఉంది తడ్కల్ మండలం 304జీవో ప్రకారం మండలం ఏర్పాటుకు జీవో జారీ చేశారు కానీ పూర్తి స్థాయిలో చేయలేక పోయారు అప్పుడే సార్వత్రిక ఎన్నికలు రావడంతో నిలిచి పోయింది 2023. డిసెంబర్ 3 తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చింది 15.నెలలు గడుస్తున్న తడ్కల్ మండలం ఏర్పాటు చేస్తాం అంటున్నారు కానీ చేయలేకపోతున్నారు. ఆ రోజు దీక్ష లో ఎమ్మెల్యే మరియు ఎంపీ కూడా కూర్చోవడం జరిగింది ఈ రోజు మీరు అధికారం లో ఉన్నారు ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ కూడా మన నారాయణఖేడ్ నియోజక వర్గంలో ఉన్నారు కావున స్థానిక ఎన్నికల ముందే తడ్కల్ మండలం ఏర్పాటు చేయండిఅని 15 గ్రామాల ప్రజలు ఎదురు చూస్తున్నా రు ప్రజల యొక్క కల నిజం చేయాల్సిన అవసరం ఉంది ఆ రోజు కూడా సాధన సమితి సభ్యు లు ఎవరు కూడా విమర్శలు చేయలేదు దీక్షలో వందల మంది పాల్గొన్నారు కానీ కేవలం నలుగురి పై 341R/w34 సెక్షన్ కింద మా పై కేసులు పెట్టడం జరిగింది మేము చట్టా నికి గౌరవించి కోర్ట్ కు వెళ్తున్నాం నిన్న లేక మొన్న బిఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి తడ్కల్ మండలం ఏర్పాటు చేయాలని సభపెట్టడం జరిగింది ప్రతిపక్షం లో ఉన్నపుడు సభలు ధర్నాలు రాస్తారోకోలు చేయడం సహజం ఇప్పటికైనా ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ కి ఎమ్మెల్యే సంజీవ రెడ్డి గారికి తడ్కల్ మండల సాధన సమితి తరపున అడుగుతున్నాం స్థానిక ఎన్నికల ముందే తడ్కల్ మండల కేంద్రము గా ఏర్పాటు చేయా ల్సిన అవసరం ఉంది అని మరొక్క సారి విన్నవించు కుంటున్నాము. అతి త్వరలో తడ్కల్ గ్రామాన్ని మండల కేంద్రముగా ఎర్పాటు చేయాలని తడ్కల్ మండల సాధన సమితి సభ్యులు రాజ్ కుమార్ పాటిల్ అన్నారు



## పిట్ట కొంచెం కూత ఘనమనిపించిన రుక్మిణి హారిక

**తెలుగు వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** పిట్ట కొంచెం కూత ఘనం అన్న నానుడికి రుక్మిణి హారిక సరిగ్గా సరిపోతుంది. ట్రైనింగ్ టీచర్ కావాలంటే 18 ఏళ్ళు నిండాలి అటువంటిది 10 ఏళ్ళకే ప్రాథమిక పరీక్షలో అన్ని ఉత్తీర్ణురాలు కావడం విశేషం.కాగా వివరాల్లోకి వెళితే అనపర్తికి చెందిన వైజాగ్ ఏవీఎం స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న రుక్మిణి హారిక(10) దక్షిణ భారత హిందీ ప్రచార సభ నిర్వహించు ప్రాథమిక నుండి అన్ని పరీక్షలు ఉత్తీర్ణురాలైందని తాత అంగర రామానుజాచార్యులు తెలిపారు.రుక్మిణి హారిక టీచర్ ట్రైనింగ్ అవ్వాలంటే18 ఏళ్ళు నిండి ఉండాలని కానీ హారికకు10 ఏళ్ళు మాత్రమేనని చెప్పారు. రుక్మిణి హారిక నానమ్మ అంగర రుక్మిణి హిందీ టీచర్ రాయవరం మండలం నదురుబాద,లొల్ల పసలపూడి, వెంటూరుc గ్రామాల్లో గ్రేడ్-1 హిందీ టీచర్ గా పనిచేసి పదవి విరమణ చెందినట్టు అంగర రామానుజాచార్యులు తెలిపారు.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

మంగళవారం,
18 మార్చి 2025



## కెవిపిఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం

**- ఎస్సీ, ఎస్టీల తరుపున అసెంబ్లీలో గొంతు విప్పాలని ఎమ్మెల్యేలకు వినతి**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 17:** ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా ఖర్చు చేయాలని, చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో భాగంగా అంబేద్కర్ అభయహస్తం కింద 12 లక్షల రూపాయలు ఇవ్వాలని దళిత అభివృద్ధి శాఖకు తక్షణమే మంత్రి నియమించాలని అసెంబ్లీలో దళిత వాణి వినిపించాలని కోరుతూ సామాజిక సంఘాల ఆధ్వర్యంలో సిపిఐ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకి అంబర్ పేట టిఆర్ఎస్ శాసనసభ్యులు కాలేరు వెంకటేష్ కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు హైదరాబాద్ నగర కార్యదర్శి బి సుబ్బారావు డిడిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ రాష్ట్ర నాయకురాలు పులి కల్పన మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రాంప్రసాద్ పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎస్ శివలింగం దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి నరసింహా తెలంగాణ అసంఘటిత రంగ కార్మికుల సమాఖ్య రాష్ట్ర నాయకులు కే సి ఎస్ ప్రసాద్ తదితరులు

## జూబ్లీ మార్కెట్‌లో తనిఖీలు చేసిన కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



**హనుమకొండ, మార్చి 17:** జూబ్లీ మార్కెట్లో శానిటేషన్ నిర్వహణ పనులను, శానిటేషన్ సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్, చెత్త తరలింపు ట్రాక్టర్ల లాగ్ బుక్, స్వీపింగ్ మిషన్ల సంబంధిత లాగ్ బుక్లను గ్రేటర్ వరంగల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెత్త తరలింపు, శానిటేషన్ నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు కమిషనర్ పలు సూచనలను చేశారు. కమిషనర్ వెంట అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమలకు వెళ్లే తెలంగాణ భక్తులకు టీటీడీ గుడ్ న్యూస్

**- తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలు చెల్లుబాటు - ఏపి సిఎమ్ చంద్రబాబు టీటీడీకి ఆదేశాలు**



**తిరుమల ,17:** తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే తెలంగాణ ప్రజాప్రతినిధులకు టీటీడీ శుభవార్త చెప్పింది. శ్రీవారి దర్శనానికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు కూడా శ్రీవారి దర్శనం కల్పించాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది. మార్చి 24 నుంచి ఈ విధానం అమలు చేయనున్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు.. తెలం గాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం కల్పిం చాలని టీటీడీ నిర్ణయించింది. భాగంగా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సంబంధించి.. తెలంగాణ ప్రజాప్రతినిధుల నుంచి సిఫార్సు లేఖలను వారంలో రెండు రోజులు మాత్రమే అనుమతిస్తారు. ఒక సిఫార్సు లేఖపై ఆరుగురికి అవకాశం ఉంది.

## నేడు కలెక్టరేట్‌లో రక్తదాన శిబిరం

**హనుమకొండ, మార్చి 17:** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులోని జిల్లా ఖజానా కార్యాలయం ప్రాంగణంలో నేడు (మంగళవారం) రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఖజానా అధికారి ఆకవరం శ్రీనివాస్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తలసేమియా బాధితుల కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో ఔత్సాహికులు, రక్త దాతలు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. రక్తదాతలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. మంగళవారం ఉదయం 9:30 గ.కు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శి బిరాన్ని ప్రారంభిస్తారని డీటీవో శ్రీనివాస్ కుమార్ పేర్కొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**● ముస్లిం సోదరులకు ఇఫ్తార్ ఏర్పాటుచేసిన శ్రీ బాలాజీ హాస్పిటల్ యాజమాన్యం ● ఇఫ్తార్‌కు ముస్లిం సోదరులకు స్వాగతం పలికిన డాక్టర్ సందీప్ ● ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు**

**● స్వయంగా భోజనం వడ్డించిన డాక్టర్ సందీప్**







**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి మార్చ్ : 17 బంట్వారం:** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీక అని వికారాబాద్ జిల్లా కేంద్రంలోని చిన్న పిల్లల వైద్య నిపుణులు శ్రీ బాలాజీ ఆస్పటల్ డాక్టర్ సందీప్ అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం సాయంత్రం ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు కాలనీవాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి డాక్టర్ సందీప్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఇఫ్తార్ విందు కోసం వచ్చే ముస్లిం సోదరులకు ఆయన ఘన స్వాగతం పలికారు. ముందుగా మసీదులో ఉపవాస దీక్ష విరమణ ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. ఇఫ్తార్ కావలసిన వంట సామాగ్రిని డాక్టర్ సందీప్ చేతుల మీదగా నిర్వాహకులకు అందించారు. అనంతరం బాలాజీ ఆస్పటల్ ఎదురుగా ఉన్న పార్కింగ్ ప్లేస్ లో రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశాడు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముస్లిం మత పెద్దలు ముస్లిం సోదరులు హాజరయ్యారు. ముందుగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి ఆ తర్వాత ఫలహారాలు అందజేసి ఉపవాస దీక్షలు విరమింప చేశారు. ఇఫ్తార్ విందు సందర్భంగా డాక్టర్ సందీప్ మాట్లాడుతూ అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. కఠినమైన ఉపవాస దీక్షల ద్వారా క్రమశిక్షణ ఏర్పడుతుందన్నారు. సర్వమత సారం ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రంజాన్ మాస ఉపవాస దీక్షలు విడిచే ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదవాలి, ఉన్నత లక్షణానికి ఎదగాలి: ప్రిన్సిపల్ బ్యూలా



**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి మార్చ్ : 17బంట్వారం:** బంటారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ బ్యూలా అధ్యక్షతన యాన్యువల్ డే సోమవారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో విజయ్ కుమార్, ఎంఈఓ వెంకటేశ్వరరావు, స్థానిక ఎస్ఐ శ్రీశైలం యాదవ్, హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బ్యూలా మాట్లాడుతూ మోడల్ స్కూల్లో 6 నుంచి 10 ఇంటర్మీడియట్ వరకు తరగతులు కొనసాగుతున్నాయని మొత్తం 600 మంది విద్యార్థులు పాఠశాలలో చదువుతున్నారని వారందరికీ క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు తెలుపుతూ వారిని భవిష్యత్తులో మంచి ఉన్నతమైన వ్యక్తులుగా రాణించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్క విద్యార్థి 10/10, సాధించాలే, ప్రతి ఒక్క తల్లిదండ్రి పేరును, నిలబెట్టాలని ఆమీన్నది, పాఠశాల స్థాయిలో క్రమశిక్షణతో చదివిన విద్య భవిష్యత్తులో మంచి ఉన్నత విద్యావంతుడుగా ఎదగడానికి అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## ఐదు గ్రామాల్లో నూరు శాతం ఇంటి పన్ను వసూలు: ఇవోపిఆర్డి ఎంఎస్ఎన్ రెడ్డి

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో(అనపర్తి):** అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలంలో కుమార ప్రియం, కరకుదురు, రాజుపాలెం, అచ్యుతాపురత్రయం, పెద్దాడ గ్రామ పంచాయతీలు 2024-25 నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేసినట్లు ఇవోపిఆర్డి ఎంఎస్ఎన్ రెడ్డి తెలిపారు. గురువారం ఇవోపిఆర్డి ఎంఎస్?ఎన్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని మిగిలిన పంచాయతీలు కూడా బ్యాలెన్స్ ఇంటి పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు.అనంతరం గొల్లల మామిడాడ గ్రామపంచాయతీ కార్యదర్శి కనక నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభినందన సభలో ఐదు గ్రామాల కార్యదర్శులు సుంకర వీరాస్వామి (కుమార ప్రియం (పన్ను1,37,856), భోగరాజు ప్రసన్నాంజనేయులు (కరకుదురు (8,24,086), కె విజయ శేఖర్ రెడ్డి (రాజుపాలెం(2,87,286) తరుణ్ (అచ్యుతాపుర త్రయం(5,86,112) మన్యం శ్రీనివాసరావు (పెద్దాడ,8,00,495)ను ఎంఎస్ఎన్ రెడ్డి, సచివాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు.నూరుశాతం ఇంటి పన్ను వసూలు చేసిన ఐదుగురు కార్యదర్శులను కాకినాడ డివిజనల్ పంచాయతీ అధికారి అన్నామణి, ఎంపీడీవో, సర్పంచులు అభినందించారు.






## హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్‌కి రాజకీయ సన్యాసం తప్పదు: సిందం శ్రీకాంత్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు హైదర్ నగర్లో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఇఫ్తార్ పార్టీ ఏర్పాటు చెయ్యగా కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారని ఇఫ్తార్ విందుకి వేల సంఖ్యలో ప్రజలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారని ఇది చూసి ఓర్వలేక హైదర్నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్ని శ్రీనివాసరావు అధికారుల మీద ఒత్తిడి తీసుకొచ్చి ఇఫ్తార్ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కనీసం ఒకరోజు కూడా లేకుండా తీయించి వేయడం దుర్మార్గం అని బీఆర్ఎస్ నాయకులు సిందం శ్రీకాంత్ విమర్శించారు. కార్పొరేటర్ నార్ని శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా అడ్డగుట్టలో నీ తన ఇంటి దగ్గర ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ నెల రోజులు అయినా కూడా అధికారులు తొలగించలేదని ఈ విధంగా అధికార పార్టీ నాయకులకు మున్సిపల్ సిబ్బంది వత్తాసు పలకడం సరికాదని అయిన విమర్శించారు. దురుద్దేశపూర్వకంగా అధికారుల మీద ఒత్తిడి తీసుకొచ్చి తీయించి వేయడం నార్ని శ్రీనివాస్ కి తగదని ఆయన అన్నారు. నార్ని శ్రీనివాస్ కి కార్పొరేటర్ టికెట్ ఇచ్చి రాజకీయ బిక్ష పెట్టిన బి.ఆర్.ఎస్ పార్టీ ఫ్లెక్సీలు తీయించి వేయడం దుర్మార్గమని ఇది ఆయనకు తగదని శ్రీకాంత్ విమర్శించారు. అందుకు రాబోయే రోజుల్లో నార్ని శ్రీనివాస్ కి రాజకీయ సన్యాసం తప్పదని సరైన సమయంలో సరైన విధంగా ప్రజలు బుద్ధి చెప్తారని సిందం శ్రీకాంత్ హెచ్చరించారు.

## పటాన్ చెర్వు పోలీసు స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ ఆప్స్ మరియు సైబర్ క్రైమ్స్ గురించి, ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలి. 17.03.2025 నాడు పటాన్ చెర్వు పోలీసు స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. గారు. పోలీసు స్టేషన్ ఆవరణ, సిబ్బంది బ్యారెక్ పరిశుభ్రతను, తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డ్లను పరిశీలిస్తూ.. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ప్రతి కేసులో నాణ్యమైన, ఇన్వెస్టిగేషన్ చేయాలని యస్.హెచ్.ఓ కు సూచనలు చేశారు. జిల్లాలో అధికంగా పటాన్ చెర్వు, అమీన్పూర్ ప్రాంతాలలో సైబర్ నేరాల జరుగుతున్నాయని, సైబర్ నేరాలలో విద్యావంతులే అధికం అని సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు, కళాశాలలో మరియు సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఉద్యోగుల తాకిడి, స్కూల్స్, కళాశాల బస్సుల వలన అధిక ట్రాఫిక్ సమస్య ఎదురవుతుందని, దీనిని అధిగమించడానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, యస్.హెచ్.ఓ కు పలు సూచనలు చేశారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడు తూ.. సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ.. అప్పులు చేసి, చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లా డుతూ.. అధికారులు సిబ్బంది 24ి7 హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని, దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు.

## ఆశ వర్కర్లకు 18 వేల వేతనం వెంటనే అమలు చేయాలి

**● తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆశ వర్కర్ల ధర్నా..**

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ ఫిబ్రవరి 17:** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18వేలు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని కోరుతూ సోమవారం పెద్ద శంకరంపేట తహసీల్దారు కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆషా వర్కర్లు ధర్నా నిర్వహించి ఉప తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లడుతూ... అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18వేలు-లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని ప్రమోషన్, పిఎఫ్, ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని వేసిన కమిటీ ఆశాల సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చి కాలయాపన చేస్తూన్నారని విమర్శించారు.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీనిచ్చిందని గుర్తు చేశారు. రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మరణిస్తే మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చి అమలు చేయడం లేదని అన్నారు.ఆషాలతో స్పూటం డబ్బాలు మోయటం రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన కింది స్థాయి అధికారులు అమలు చేయడం లేదని విమర్శించారు.ఈ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆశాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ఫిక్స్ వేతనం రూ,18 వేలు వెంటనే అమలు చేసి ఉద్యోగ భద్రత, పిఎఫ్ ,ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఈ పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.నాయకులు మహేష్ ఆశ వర్కర్లు సౌందర్య.. లక్ష్మి నాగమణి.. శిల్ప పద్మాబాయి ..మంజుల గంగమని ..సుశీల.. మౌనిక.. పద్మిని బాయి.. యాదమ్మ..తదితరులు పాల్గొన్నారు.



## క్రైమ్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన జనార్ధన్



**హనుమకొండ, మార్చి 17:** రంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్ డీసీపీగా జనార్ధన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. 1989 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన జనార్ధన్ వరంగల్, ఖమ్మం, సీఐడీ విభాగాల్లో వివిధ హోదాల్లో పని చేశారు. తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్‌లో అదనపు ఎస్పీగా పని చేస్తున్న జనార్ధన్‌కు డీసీపీగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ డీసీపీగా నియామకమయ్యారు.

## ఎర్రగట్టుగుట్ట వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**హనుమకొండ, మార్చి 17:** ఎర్రగట్టు గుట్ట శ్రీ శ్రీ శ్రీ స్వయంభు వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా.. సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే నాగరాజుని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అరెల్లి లింగస్వామి డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్





**హనుమకొండ, మార్చి 17:** వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట మండల మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు మావయ్య గోనె నారాయణ రావు ఇటీవల మృతి చెందారు. సోమవారం నారాయణ రావు దశదిన కర్మ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆరూరి వెంట పార్టీ నేతలు, నాయకులు ఉన్నారు.

## రాజీవ్ యువ వికాసం.. యువతలో ఆశలు ..!



**కరీంనగర్ టౌన్ మార్చి 17:** రాజీవ్ యువ వికాసం తో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని యువతలో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఈ పథకం ద్వారా SC, ST, BC, మైనారిటీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయనున్నారు, ఈనెల 17 నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అర్హులైన వారికి రూ.3 లక్షలలోపు విలువైన యూనిట్లు మంజూరు చేయనున్నారు. ఈ పథకానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం https: //tgobmms.cgg.gov.in సైట్‌ని విఙ్ఞించాలని అధికారులు తెలిపారు.

# రోడ్డును తవ్వారు.. వదిలేశారు..

- అధికారుల నిర్లక్ష్యానికి... అమాయకులు బలి
- మరమ్మతుల కోసం రోడ్డును తవ్వివదిలేస్తున్న వైనం
- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు..
- వరుస ప్రమాదాలు జరుగుతున్నా మేలుకోని అధికారులు
- నిత్యం వందలాది వాహనాల రాకపోకలు ...
- కాంట్రాక్టర్లనిర్ల క్షనికి పరాకాష్ట...
- నత్త నడకన.. నెలలు గాడిచినపూర్తి కానీ పనులు...









**మన్నేపల్లి సాంబశివరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**తెలంగాణ తెలుగు/వెలుగు శేరిలింగంపల్లి :** మియాపూర్ ఏమ్మెల్యే క్యాంప్ కార్యాలయం రోడ్ సివారేజ్ బోర్డ్ మెయిన్ పైపు డ్రైన్కు మరమ్మతులు చేపట్టిన శివ రేజ్ బోర్డ్ ,జలమండలి అధికారులు రోడ్డును తన్వి వదిలేశారు. మరమ్మత్తుల అనంతరం కనీసం ప్ర మాదలు జరిగిన సైతం వారికి పట్టక పోవడంతో వహానాధార్లు అగ్రామ్ వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో వాహనలు అటుగా వాస్తు ప్రమాదాల బారిన పడుతు న్నారు. అధికారుల అలసత్వం కాంట్రాక్టర్ రా నిర్లక్ష్యం తో ఈ నడి రోడ్డు మధ్యలో తవ్వి ఉంచడంతో నడి రోడ్డుపై తవ్విన మట్టిని అక్కడే వదిలేశారు. నామమాత్రంగా కర్రలు పాతి రిబ్బన్ కట్టినప్పు టికీ రాత్రి సమయంలో వాహనదారులు దీనిని గమనించక ప్రమాదాల బారిన పడుతున్నారు. వరుసగా రాత్రి సమయంలో పలువురు ద్విచక్ర వాహనదారులు. మట్టిదిబ్బను ఢీకొట్టి కిందపడి గాయాలపాలయ్యారు. రాత్రి 9 గంటల సమయంలో హెచ్ఎంటి కి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఉద్యోగానికి వెళ్లి తిరిగి వస్తున్న నేపథ్యంలో తన ద్విచక్ర వాహనంపై నుండి జారీ కింద పడ్డాడు రోడ్డులో వస్తుండగా, రాత్రివేళ కావడంతో సదరు మట్టిదిబ్బ కనిపించక పోవడం సాఫ్ట్వేర్ ఇంజనీర్ కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. ఇతడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. శివరేజ్ బోర్డు, జలమండలి అధికారుల నిర్లక్ష్యానికి ఈరోడ్డు గుండా వెళ్లే వాహనదారులు ప్రమాదాల బారిన పడాల్సి వస్తుంది. ఇప్పటికైనా జలమండలి, శివరేజ్ బోర్డు అధిఅరులు మేలుకొని అమాయక ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా. తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పక్కనే విద్యుత్ సబ్స్టేషన్ ఉన్నప్పటికీ **ఈ రోడ్డులో విఘ్యుత్ లైట్లు లేకపోవడం చీకటి మయంగా మారింది . విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయాలని కోరుచున్నారు:** మియాపూర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ రోడు లో రోడ్డు నిర్మాణం పూర్తిచేసి వాహనదారుల రాకపోకలకు రోడ్డును అందుబాటులోకి తీసుకురావాలని వాహనదారులు కోరుతున్నారు ఇప్పటికైనా విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయ లని స్థానికులు మొరపెట్టుకుంటున్నారు.**త్వరలో ప్రజలకు అందుబాటులోకి ఈ రోడ్డును తీసుకురండి** మదీనగూడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ రోడ్డులో నడిరోడ్డు పై ఉన్న మట్టిదిబ్బ లవల్ల ఇబ్బంది పడుతున్నారు. నెలలు గడిచిన కాంట్రాక్టర్లు పూర్తి చేయడం లేదు. నత్త నడకన పనులు జరుగుతున్నాయి. జలమండలి అధికారులు, శివ రేజ్ బోర్డు అధికారులు డ్రైనేజీ త్వరిత గతిన పూర్తి చేసి ఈ రోడ్డు గుండా వెళ్లే అమాయకపు ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా ఆయా శాఖల అధికారులు స్పందించి ప్రజలు ప్రమాదాల పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నేపల్లి సాంబశివరావు కోరారు.**ప్రమాదాలు జరగకుండా చూసుకుంటాం అధికారులు** మరమ్మతులు... చేపట్టి స్థానికంగా కర్రలు పాతి రిబ్బన్ కట్టామని, అయినపు టికీ స్థానికంగా ప్రమాదాలు జరగడం బాధాకరమని, ఇక మీదట ఇలాంటి ప్రమాదాలు జరగకుండా సరైన జాగ్రత్తలు తీసుకుంటామని జలమండలి డిజీ.ఎం వివరణ ఇచ్చారు. పనులను కూడా త్వరలోనే పూర్తి చేస్తాం వివిధ కాలనీలా నుండి రావడానికి ఇదే ప్రధాన రహదారి. నడిరోడ్డులో ఉందని, మరమ్మతుల కోసం సుమారు. 10 పీట్ల లోతు తవ్వ దం జరిగిందనీ, వెంటనే మట్టితో నింపి వదిలేస్తే రోడ్డుపై వెళ్లే భారీ వాహనాలు అక్కడ కృంగిపోయే ప్రమాదము వు టుందని అందువలన పనులు పూర్తి చేయలేదని తెలిపారు. ఏది ఏమైనా ఇక నుండి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని డీజీ ఏం అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో అరెస్టైన మహిళా జర్నలిస్టులు రేవతి, తన్వి యాదవ్‌లను చంచల్ గూడా జైల్లో పరామర్శించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

- ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మా రెడ్డి
- ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ రెడ్డి, డా.దాసోజు శ్రవణ్
- బీఆర్ఎస్ సీనియర్ నేతలతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 17:** ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ చెప్పిన ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రజలంతా అదేదో సంక్షేమ రాజ్యం అని భ్రమపడ్డారు. కేసీఆర్ కంటే ఎక్కువ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందేమో అన్న అపోహ పడ్డారు. కానీ ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహార శైలిని చూస్తుంటే ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ రోజులని గుర్తు తెచ్చేలా ఉంది. ఆడబిడ్డలను అక్రమ కేసులతో జైల్లో వేయడమే ఇందిరమ్మ రాజ్యమా? కాంగ్రెస్ ప్రభుత్వం తమను మోసం చేసిందని ప్రజలు అంతా భావిస్తున్నారు. ఓపెన్ గా మాట్లాడుకుంటున్నారు 420 హామీలను ఇచ్చి తమని మోసం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కిందని ప్రజలు తమ ఆక్రోశాన్ని వెలిబుచ్చుతున్నారు. ముఖ్యమంత్రికి అర్థం కావడానికి ఆయన మాట్లాడే బజారు భాషలోనే మాట్లాడితే బాగుంటుందని కొంతమంది సామాన్యులు కూడా అదే భాషను ఉపయోగిస్తున్నారు. రాహుల్ గాంధీ చెప్పిన మొహబ్బత్ కి దుకాన్ ఇదేనా అని ఇవాళ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జనం నిలదీస్తే.. ప్రజలు ప్రశ్నిస్తే జర్నలిస్టులపై ఉక్కు పాదం మోపుతారా? జర్నలిస్టులను జైలుకు పంపుతారా? ఒకరిద్దరు జర్నలిస్టులను కాదు పదుల సంఖ్యలో జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు, దాడులతో వేధిస్తుంది. ప్రభుత్వం మీద ప్రజల్లో ఉన్న అసహనాన్ని చూపిస్తున్నందుకే యూట్యూబ్ జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి అక్కసు వెళ్ళగక్కుతున్నారు. 6 గ్యారంటీలతోపాటు ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యమని పెద్ద పెద్ద మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి, ప్రజలు గొంతు విప్పితే మాత్రం తట్టుకోలేకపోతున్నాడు తన భార్యా పిల్లలను దూషిస్తున్నారని బాధపడుతున్న రేవంత్ రెడ్డి గతంలో మా మీద అవాకులు చెవాకులు మాట్లాడిన సంగతి మర్చిపోయారా? మా పిల్లల ప్రస్తావన తీసుకొచ్చినప్పుడు రేవంత్ కు కుటుంబం గుర్తుకు రాలేదా? నువ్వు మాట్లాడితే మంచిది ఇంకొకరుమాట్లాడితే మంచిది కాదా ? రేవంత్ రెడ్డి ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలి. సిగ్గు తెచ్చుకోవాలి. బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇవాళ రేవతి తనివి యాదవ్ లను కలిసి వారికి ధైర్యం చెప్పాం. వారి తరపున న్యాయపోరాటం చేస్తాం జైల్లో పెడతామంటే భయపడడానికి ఇక్కడ ఎవరూ లేరు. మేమంతా ఉద్యమాల నుంచి వచ్చిన వాళ్ళం. జనం నుంచి వచ్చినవాళ్లం. కేసులకి బెదిరింపులకి భయపడే వాళ్ళంకాదు రేపు రేవంత్ రెడ్డి కూడా ఇదే శాస్తి జరుగుతుంది. ఆయనకు వంతపడే వాళ్లకు కూడా జరుగుతుంది రేవతి, తన్వియాదవులకు జరిగిందే రేపు మిగితా జర్నలిస్టులకు కూడా జరగవచ్చు ప్రజల ఆక్రోశాన్ని చూపించడమే వారు చేసిన తప్పా? రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా కచ్చితంగా ప్రశ్నిస్తూనే ఉంటాం .. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ అన్ని రంగాల్లో విఫలమైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఒప్పుకున్నాడు. 71 వేల కోట్ల ఆదాయం తగ్గిందని నిన్న స్టేషన్ ఘన్ పూర్ లో రేవంత్ రెడ్డి చెప్పిండు రేవంత్ అసమర్థ విధానాల వల్లనే ఆదాయం తగ్గింది. తాము వచ్చాక తెలంగాణ లో అన్ని రంగాలు చాలా బాగున్నాయి అని చెప్పుకున్న రేవంత్ రెడ్డి 71 వేల కోట్ల ఆదాయం ఎలా తగ్గిందో చెప్పాలి. తెలంగాణ రైజింగ్ కాదు తెలంగాణ ఈజ్ ఫాలింగ్ అని నిన్ననే ముఖ్యమంత్రి కన్ఫర్మ్ చేశారు. పిచ్చోడైన రేవంత్ రెడ్డి చేతిలో రాయిల తెలంగాణ మారింది. జర్నలిస్టులను జైల్లో పెడతామని నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డికి కాలమే సమాధానం చెబుతుంది. దయచేసి మీడియా గొంతు విప్పి రేవంత్ రెడ్డి అక్రమాలపై మాట్లాడాలి

## పూర్వ విద్యార్థిని, ఒంటరి మహిళకి ఆర్థిక సహాయం అందజేత



**పరకాల, మార్చి 17:** ప్రధానోపాధ్యాయులు రేవూరి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో.. జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భాగంగా సోమవారం ఉపాధ్యాయులు, తనతో చదువుకున్న విద్యార్థిని, విద్యార్థులు అందరూ కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. భాష బోయిన జ్యోతి ఆర్థిక పరిస్థితులు బాగా లేనందువలన నిరుపేద ఒంటరి మహిళకు చేయూత అందించాలనే.. తలంపుతో పూర్వ విద్యార్థులతో కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. ఇందులో భాగంగా ప్రధానోపాధ్యాయులైన రేవూరి భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులైన కే భద్రయ్య, భాస్కర్ రావు, రవికుమార్, కలకొండ వెంకటేశ్వర్లు, రమేష్, సాధిక్ భాష, ఉపాధ్యా యునులైన శోభా కలిసి ఆర్థిక సహాయం అందించడం జరిగినది. అలాగే పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో విద్యార్థులందరూ కలిసి తమ సహాయ సహకారాలను తోటి విద్యార్థిని విద్యార్థులకు ఎల్లవేళలా అందిస్తామని భరోసా ఇచ్చారు.

## డీలిమిటేషన్ అంశంపై రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి స్పష్టత లేదు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 17:** అఖిలపక్ష సమావేశ నిర్వహణపై ప్రభుత్వానికి తగిన స్పష్టత లేదు.కాంగ్రెస్ పార్టీకి డీలిమిటేషన్ అంశంలో ఏ వైఖరి ఉన్నదో వారికే తెలియదు. దేశంలో అందరికంటే ముందు డీలిమిటేషన్ వల్ల తెలంగాణకి, దక్షిణాది రాష్ట్రాలకు జరగబోయే నష్టాల గురించి మాట్లాడింది మా పార్టీనే. డీఎంకే పార్టీ కన్నా ముందే, చాలా కాలంగా మేము డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరగబోయే నష్టంపై జాతీయ వేదికలపై మాట్లాడుతున్నాం. దేశ ప్రయోజనాల కోసం పాటుపడుతున్న దక్షిణాది రాష్ట్రాలకు డీలిమిటేషన్ విధానం నష్టం కలిగిస్తుందని మేము చెప్తూ వస్తున్నాం. డీలిమిటేషన్ వల్ల రాష్ట్రానికి కలిగే నష్టాలను కేంద్ర ప్రభుత్వానికి గట్టిగా తెలియజేస్తాం. డీలిమిటేషన్ విషయంలో కేంద్ర ప్రభుత్వం పైన పోరాడుతాం. డీలిమిటేషన్ అంశం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేదు, కానీ రాష్ట్ర ప్రభుత్వానికి దీనిపై స్పష్టత ఉందా? తెలంగాణ కాంగ్రెస్ నాయకులకు డీలిమిటేషన్ విషయంలో ఏ బాధ్యత ఉందో వారు సమాధానం చెప్పాలి. 22న చెన్నైలో జరగనున్న డీఎంకే సమావేశానికి హాజరవుతాము. ఈ సమావేశానికి పార్టీ తరపున నేను హాజరై, మా పార్టీ విధానాన్ని బలంగా వినిపిస్తాను.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మంగళవారం, 18 మార్చి 2025



# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**● అధికారులు అర్జీదారుల సమస్యలపై**

**నిర్లక్ష్యం వహించరాదు: జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్**



**కడప టౌన్ :** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పిజిఆర్ఎస్ దరకాస్తులపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసులు,ఆ మెప్మా పిడిల కిరణ్ కుమార్, ఎస్డీసి వెంకటపతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 10 వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు




**కడప రూరల్ మార్చి 17:-** జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఈ రోజు ప్రారంభమైన పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ప్రత్యేక పోలీసు బృందాలచే పరీక్షా కేంద్రాల వద్ద పెట్రోలింగ్ చేపట్టడం, పరీక్షలలో పాల్గొనే విద్యార్థులు, పరీక్షల నిర్వహణ స్కూళ్ల సిబ్బంది మినహా ఎవర్నీ ఆ పరిసర ప్రాంతాల్లోకి రాకుండా చర్యలు చేపట్టారు పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లే విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు, మరియు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.పరీక్షలు సజావుగా, సాఫీగా జరగడానికి జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి జిల్లా పోలీసు శాఖ తరపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.

# వైసిపి లీగల్ సెల్‌కు కబీర్ దాస్ ఎంపిక



**దేవనకొండ మార్చి 17:-**వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న కార్యకర్తలను ఎప్పుడు గుర్తిస్తుందని అపార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్.వి మోహన్ రెడ్డి అన్నారు. పార్టీ లీగల్ సెల్ కు కర్నూలు జిల్లా దేవనకొండ కు చెందిన న్యాయవాది కబీర్ దాస్ ను ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఆలూరు లీగల్ సెల్ సభ్యుడిగా వీరన్న రావు, చిప్పగిరి మండలం నంచర్ల చెందిన బి మోహన్ లను ఎంపిక చేసామన్నారు.ఈ సందర్భంగా లీగల్ సెల్లుకు ఎంపికైన సభ్యులు మాట్లాడుతూ పార్టీ తమపై నమ్మకంతో తమకు అప్పగించిన బాధ్యతలు సమర్థంగా నిర్వహించి పార్టీ అభివృద్ధి కోసం పాటుపడతామన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎస్ వి. మోహన్ రెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జనసేనా జనవాణి కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ఎం ఎస్ డి సి చైర్మన్



**మంగళగిరి మార్చ్ 17:-** మంగళగిరిలో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద ఈరోజు ఉదయం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు తమ సమస్యలను తెలిపారు.వారి నుంచి అర్జీలను ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ , జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు స్వీకరించారు.అర్జీ దారుల సమస్యలను తక్షణ పరిష్కారం కొరకు అధికారులకు ఫోన్ చేసి సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కె.శివపార్వతి, లీగల్ సెల్ ప్రతినిధి జయలక్ష్మి, ఏపి పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వతం మధుసుధానరావు, జనసేన పార్టీ గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి,మునగపాటి వెంకట మారుతీరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరావు, మంగళగిరి నియోజకవర్గ యువజన నాయకులు చిట్టెం అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# కుడికాలువకు హంద్రీనీవా నీరు విడుదల



**దేవనకొండ మార్చి 17:-** పందికోన రిజర్వాయర్ నుండి కుడి కాలువకు అధికారం హంద్రీనీవా నీరు విడుదల చేశారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసుకున్న టిడిపి సీనియర్ నాయకులు బడి గింజల రంగన్న,ఆకుల వీరేష్, పింజరి రాజా సాహెబ్, సర్పంచ్ మాల బండ్లయ్య హంద్రీనీవా అసిస్టెంట్ ఇంజనీర్ కు ఫోన్ చేసి రైతులు ఇబ్బందులు గురించి మరియు గద్దరాళ్ల మారమ్మ దేవరా సందర్భంగా హంద్రీనీవా నీరుని ఒక వారం రోజులు పాటు వదలాలని కోరారు. వెంటనే స్పందించి అధికారులు వారం రోజులు పాటు రిజర్వాయర్ లో వున్నా నీరుని వదిలేందుకు అనుమతిచ్చారు. దీంతో రైతులందరూ తను వేసుకున్న పంటలను వేరుశనగ,మిరప మొక్కజొన్న, కూరగాయ పంటలు నీరు కట్టుకొని పంట దిగుబడులు కోతలు చేసుకోవాలని చెప్పడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. పి. సుదర్శన్, టీ.మురళి నీరు వదలడం తో హర్షం వ్యక్తం చేశారు.

# భూగర్భ డ్రైనేజీ కాలువల లీకేజీలు రాకుండా చూడాలి

**- 17.589 ఎపసకాలంలో పన్నులు**

**వసూలు చేయండి: కమిషనర్ ఎన్.మౌర్య**



**తిరుపతి మార్చి 17:-** నగరంలో ఎక్కడా భూగర్భ డ్రైనేజీ కాలువల లీకేజీలు రాకుండా తగు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరపాలక సంస్థ పరిధిలోని 35 వ వార్డులో డిప్యూటీ మేయర్ ఆర్.సి.ముని కృష్ణ, హెల్త్, ఇంజినీరింగ్, ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో కలసి పారిశుధ్య పనులను కమిషనర్ పరిశీలించారు, అనంతరం కార్యాలయంలో అధికారులతో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో భూగర్భ డ్రైనేజీ కాలువల లేకేజీల పై పిర్యాదులు ఎక్కువ వస్తున్నాయని అన్నారు. వీటిని అరికట్టేందుకు తగు ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ఎక్కడా చెత్తకుప్పలు లేకుండా శుభ్రం చేయాలని అన్నారు. కాలువల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ముఖ్యంగా అస్థిపన్నులు, నీటి పన్నులు తదితర పన్నులను అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి సకాలంలో వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. సకాలంలో పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని ప్రజలకు కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డిసిపి మహాపాత్ర, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, మేనేజర్ హాసిమ్, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# పట్టణంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి: సిపిఎం డిమాండ్




**పత్తికొండ మార్చి 17:-**పత్తికొండ పట్టణంలో చాలా రోజులుగా పరిష్కారం కాని సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ స్థానిక సమస్యలను పరిష్కరించాలి సిపిఎం మండల కమిటీ పత్తికొండ పట్టణంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టారు. స్థానిక ఈశ్వర్ రెడ్డి భవన్ నుండి ఆర్డిఓ ఆఫీస్ వరకు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నాయకులు సిద్దయ్య అధ్యక్షత వహించారు. మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలైనప్పటికీ సమస్యలు ఎక్కడికి అక్కడే నిలిచిపోయాయని, పత్తికొండ పట్టణంలో ముఖ్యంగా 8వ వార్డు నుండి 14 వ వార్డు వరకు మంచినీటి సమస్య చాలా తీవ్రంగా ఉందని, వారానికి ఒకసారి నీళ్లు వస్తున్నాయని కాలనీవాసులు సిపిఎం పార్టీ కి తెలిపారు. అంతేకాకుండా జగజ్జీవన్ రామ్ కాలనీ యందు సిసి రోడ్లు సగం మాత్రమే వేసి సైడ్ కాలవలు వేయడంతో మురుగునీరు నిలబడి కాలనీవాసులు రోగాలకు గురవుతున్నారని, కాలనీలో చాలామందికి రేషన్ కార్డులు పెన్షన్లు అర్హులైన కూడా రాలేదని అన్నారు. అలాగే పత్తికొండ పట్టణంలో రోడ్డు విస్తరణ కార్యక్రమం చేపట్టాలని, వ్యవసాయ కూలీలకు 9 వారాలైన వేతనాలు రాలేదని, 672 సర్వే నెంబర్లో ప్రభుత్వం పట్టాలిచ్చి ఇంతవరకు ఇళ్ల స్థలాలు చూపించలేదని వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించాలని సమస్యలపై ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ భరత్ నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కాశన్న, మండల కమిటీ సభ్యులు రంగారెడ్డి, కాలనీవాసులు పులి రాజు, కారన్న, బ్రహ్మయ్య, సూరి, గంగన్న, మద్దమ్మ, హనుమంతమ్మ, ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి రమేష్, హమాలి వర్కర్స్ నాయకులు రామాంజనేయులు, ఆటో వర్కర్స్ నాయకులు మహబూబ్ బాషా, అంజి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 52 వినతులు: కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి మార్చి 17:-** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 52 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 6 మంది తమ సమస్యలు తెలుపగా, 46 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి. మునికృష్ణ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రకాశం పార్కును ఉదయం 4.30 గంటలకు తెరవాలని, అన్నారావు కూడలి వద్ద బోర్ మోటార్ మరమ్మత్తులు చేయించాలని, మధురానగర్ లోని తెలుగుగంగ కార్యాలయం వద్ద చెత్త వేస్తున్నారు, నిరోధించాలని, నగరంలోని పలు ప్రాంతాల్లో చికెన్ పకోడా రోడ్డుపైన ఓపెన్ గా కాల్చుతుండడంతో ఇబ్బందిగా ఉందని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా చర్యలు చేపట్టాలని, రాదేశ్యాం అపార్ట్మెంట్ వద్ద ఏర్పాటు చేసిన వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ సౌండ్ ఎక్కువగా ఉందని, గోవిందయ నగర్ వద్ద కుక్కల బెడద ఎక్కువగా ఉందని, ప్రకాశం పార్కుల్లో డి.జె. సౌండ్ ఎక్కువగా ఉంది తగ్గించాలని, వాకర్స్ కి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పక్కన కాలువలో పేరుకుపోయిన చెత్త తొలగించాలని, నగరంలో నీటి వ్యాపారం కోరందుకోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి అరికట్టాలని ప్రజలు కోరారని తెలిపారు. ఆయా విభాగాల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డీసీపీ మహాపాత్ర, డి.ఈ.లు, ఏసిపి లు, తదితరులు ఉన్నారు.



# మధ్యవర్తిత్వంపై న్యాయవాదులకు 40 గంటల శిక్షణ

**కర్నూలు మార్చి 17:-** రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సోమవారం కర్నూలు,నంద్యాల జిల్లాల న్యాయవాదులకు మరియు ఎన్. జి. ఓ ల కు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యాలయ భవనంలో 40 గంటల శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి/ జిల్లా న్యాయ సేవాది కార సంస్థ అధ్యక్షులు జి. కబర్ది జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ఆదేశాల ప్రకారం హైకోర్ట్ అన్నీ జిల్లా కోర్టుల్లో మధ్యవర్తిత్వం ప్రవేశ పెట్టాలని తీర్మానించింది అన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 17 నుంచి 21 వరకు (భావన %ఒ% మధ్యవర్తిత్వం యొక్క సాంకేతికతలు) మధ్యవర్తిత్వంలను యే విధంగా చేయాలి అని న్యాయవాదులకు మరియు యన్. జి. ఓ లకు అవగాహన కల్పించనున్నారు. కేరళ నుండి మధ్యవర్తిత్వం శిక్షణ సిబ్బంది సురేష్, పి .జి. మరియు జ్యోతి గోపి నాధన్ హాజరై శిక్షణ కల్పిస్తారని ఆయన తెలిపారు. తదనంతరము జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఈ కార్యక్రమమును కొనసాగించారు. వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గంగా సివిల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్ 89 క్రింద పరిగణించేదే మధ్యవర్తిత్వం అని తెలిపారు. దీనివల్ల కోర్ట్ లో కేసులు విచారణ వరకు వెళ్లకుండా పరిష్కరించు కోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమములో కర్నూలు,నంద్యాల జిల్లాల న్యాయవాదులు యన్. జి. ఓ లు పాల్గొన్నారు.




# రైల్వే కోడూరు మార్కెట్ యార్డ్ చైర్మన్

**● పదవి ఆశిస్తున్న టిడిపి నాయకులు గడ్డం చెంగల్ రాజు**

**ఓబులవారిపల్లి మార్చి 17 :** రైల్వే కోడూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి నీ ఆశిస్తున్న ఓబులవారిపల్లి మండలానికి చెందిన బొమ్మవరం గ్రామం టిడిపి నాయకులు గోపాలనందరెడ్డి అత్యంత సన్నిహితుడు గడ్డం చెంగల్ రాజు పదవిని ఆశిస్తున్నట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు ఆయన అనుచరులు బొమ్మ వరం బిపి రాజు పల్లి పెద్దవరంపాడు తదితర పంచాయతీలలో అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ పలువురు ఆయన అభిమానులు కూడా మార్కెట్ యార్డ్ చైర్మన్ గా చంగల్ రాజుకు అవి బాధ్యతలు అప్పగిస్తే మంచిదేనా అని అధిష్టానానికి చంగల్ రాజా అభిప్రాయాన్ని తెలియపరిచేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది ఏది ఏమైనా కూడా చైర్మన్ ముక్కారూపానందరెడ్డి కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా గత 15 సంవత్సరాలుగా ఆయన వెంట నడుస్తూ ఆయన అడుగుజాడల్లో ఉంటూ ఆయన ఏ పార్టీలో ఉన్న ఆ పార్టీకి వీర విధేయుడిగా ఉండటం వారి కుటుంబ సభ్యులు చెప్పిన మాటకు తలకి వీధి విధానాలు చేపడుతూ పలువురు చేత క్షత్రియ నాయకులు క్షత్రియ సంఘాల ద్వారా మంచి పేరు తెచ్చుకొని పలువురుతో సస్తంబంధాలు కొనసాగిస్తూ ఉంటున్నారని పలు క్షత్రియ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు



# ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి: జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్



**కడప మార్చి 17:-** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు సిబ్బంది సహాయం చేసి ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. ప్రకాష్ బాబు, డి.టి.సి డి.ఎస్పీ అబ్దుల్ కరీం, మహిళా పి.ఎస్ డి.ఎస్పీ రమాకాంత్ పాల్గొన్నారు.

# నిరుపేద ముస్లిం కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

**● నిరుపేద కుటుంబాలకు బాసటగా గీతా గోవిందం సేవా సమితి ట్రస్ట్**



**తిరుపతి మార్చి 17 : -** తిరుపతి పట్టణంలోని స్థానిక ఎల్బీనగర్ లో నివాసం ఉంటున్న ఒక నిరుపేద ముస్లిం కుటుంబానికి బాసటగా నిలిచిన గీతాగోవిందం ట్రస్ట్ సమితి. వివరాల్లోకి వెళితే తిరుపతి పట్టణం ఎల్బీనగర్ లో నివాసం ఉంటున్న చోటా సాహెబ్ చాలా పెద్ద కుటుంబం, అయితే గత పది సంవత్సరాల క్రితం ఆయన అనారోగ్య కారణాలవల్ల మరణించడం జరిగింది. ఆ చోటా సాహెబ్ కు భార్య నూర్జహాన్, కుమారుడు ఉన్నారు. చోటా సాహెబ్ మరణాంతరం నూర్జహాన్ మంచానికి పరిమితమై, చెవులు కూడా వినిపించడం లేదని, వారి కుమారుడు సంపాదన కూడా అంతంత మాత్రమే, కూలి పని చేసుకుంటూ బతుకుతున్నారని, ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పరిస్థితిని అక్కడ ఉన్నటువంటి కొంతమంది ఎస్వీ యూనివర్సిటీలో నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కోటగారం మురళి కి తెలియజేశారు. అనంతరం మురళి ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి ని, గీతాగోవిందం సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ దామోదరం కు వివరించారు. సమాచారం అందిన వెంటనే దామోదరం ట్రస్ట్ కమిటీ సభ్యులను చోటా సాహెబ్ కుటుంబ పరిస్థితిని పరిశీలించి, వారికి కావలసిన సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆ కుటుంబానికి నెలకు సరిపడే సరి నిత్యవసర సరుకులను, అదేవిధంగా మంచానికి పరిమితమైన నూర్జహాన్ కు నెలకు సరిపడే డైపర్స్ అందించారు. ఈ కార్యక్రమంలో గీతాగోవిందం ట్రస్ట్ సభ్యులు బాల గురప్ప, ప్రొఫెసర్ వరదరాజులు, కాకులూరు గుణశేఖర్, ఉమాపతి, డాక్టర్ గోపాలకృష్ణ, ఉమాదేవి, బిజినెస్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఓకే కాన్పులో ముగ్గురు పిల్లలకు జన్మ సిటిజన్ హాస్పిటల్ డాక్టర్ ఎస్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో విజయవంతంగా డెలివరీ



**గుంటూరు మార్చి 17:-** హైదరాబాదుకు చెందిన 26 సంవత్సరాల పద్మావతి వివాహం జరిగి గత ఐదు సంవత్సరాల నుండి పిల్లలు లేక అనేక హాస్పిటల్స్ తిరిగి ఇబ్బందులు పడుతూ గుంటూరు సిటిజన్ హాస్పిటల్ లో ప్రముఖ డాక్టర్ భాగ్యలక్ష్మి దగ్గర సంప్రదించగా ఆమె పరివేక్షణలో వైద్య సేవలను పొందుతూ గర్భం దాల్చి ఆదివారం ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలకు జన్మనివ్వడం అద్భుత సంఘటన అని ప్రముఖ ఒబెస్ట్రిక్ అండ్ గైనకాలజీ డాక్టర్ ఎస్ భాగ్యలక్ష్మి తెలిపారు. ముఖ్యంగా గుంటూరు సిటిజన్ హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య సౌకర్యాలతో పిల్లలు లేక ఇబ్బందులు పడుతున్న వారికి అత్యాధునిక వైద్య సేవలను అందిస్తూ అత్యంత క్లిష్టమైన శాస్త్ర చికిత్సల ద్వారా వైద్య సేవలను అందిస్తున్నట్లు డాక్టర్ ఎస్ భాగ్యలక్ష్మి తెలిపారు. వైద్య చరిత్రలో ఇటువంటి చికిత్స అరుదైన సంఘటన అని ఇటువంటి క్లిష్టమైన వైద్య చికిత్స విజయవంతం కావడానికి తోడ్పాటు అందించిన పీడియాట్రిషన్ డాక్టర్ రాజా మరియు హాస్పటల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ దరఖాస్తుల ఆహ్వానం

**● రిజిస్ట్రేషన్ చివరి తేదీ 10 ఏప్రిల్ 2025**

**కడప మార్చి 17 :** గుంటూరులోని ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ 2025-26 అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ కోసం ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల అభ్యర్థుల కోసం రిజిస్ట్రేషన్ ప్రారంభించినట్లు గుంటూరులోని గుంటూరు ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం వారు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.అందులో భాగంగా వివిధ కేటగిరీలలో అగ్నివీర్‌ల యొక్క నియామకం కోసం రిజిస్ట్రేషన్‌ను www.joinindianarmy.nic. in ద్వారా చేయవచ్చన్నారు. రిజిస్ట్రేషన్ చివరి తేదీ 10 ఏప్రిల్ 2025 గా నిర్ణయించడమైనది. కాగా ప్రస్తుతం ఒక అభ్యర్థి అగ్నివీర్‌లో రెండు వేర్వేరు కేటగిరీలకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ ను.. మొదటి సారిగా తెలుగుతో సహా 13 వేర్వేరు భాషలలో నిర్వహించబడుతోంది. ఎన్సిసి ఎ బి సి' సర్టిఫికేట్ హోల్డర్లు మరియు అన్ని కేటగిరీలకు మెరిటోరియస్ క్రీడాకారులకు మరియు అగ్నివీర్ టెక్నికల్ కేటగిరీకి ఐటిఐ డిప్లొమా అర్హత సాధించిన అభ్యర్థులకు బోనస్ మార్కులు కూడా ఇవ్వబడతాయన్నారు.గుంటూరు, కర్నూలు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, అనంతపురం, వైఎస్ఆర్ కడప, ప్రకాశం, చిత్తూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, తిరుపతి, అన్నమయ్య మరియు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్యసాయి జిల్లాలకు చెందిన ఆసక్తిగల అభ్యర్థులందరూ అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్ అసిస్టెంట్, అగ్నివీర్ టెక్నికల్/అగ్నివీర్ ట్రేడ్స్‌మెన్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.రిక్రూట్‌మెంట్ ప్రక్రియ ఆటోమేటెడ్ విధానంలో పూర్తిగా పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని, అగ్నివీర్‌గా సైన్యంలో చేరేందుకు నిర్వహిస్తున్న రిక్రూట్‌మెంట్ కోసం ఎక్కడా ఎటువంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం ఉండదని అభ్యర్థులు గుర్తించుకోవాలని గుంటూరు ఆర్మీ రిక్రూట్మెంట్ కార్యాలయం వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గెస్ట్ లెక్చర్ కార్యక్రమం



**రాయచోటి మార్చ్ 17:-** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నాడు మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థినీ విద్యార్థుల కోసం సెమీ కండక్టర్స్ అంశంపై అతిథి ఉపన్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ టి. అమర్నాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల దృక్పథంలో మార్పు రావాలని, శాస్త్ర సాంకేతిక రంగంలో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని, కష్టపడే మనస్తత్వం విద్యార్థులు అలవర్చుకోవాలని, విద్యార్థుల ఆలోచనలు సానుకూలంగా ఉంటూ ఆచరణాత్మకత పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ , అన్ని సబ్జెక్టుల యందు కఠినమైన పాఠ్యాంశాలను, అపార బోధన రంగం మరియు పరిశ్రమలలో అనుభవం ఉన్న అధ్యాపకులచే కళాశాలలో గెస్ట్ లెక్చర్ కార్యక్రమాల ద్వారా సులువుగా అర్థమయ్యే రీతిలో డిజిటల్ విధానం ద్వారా అందించే బోధన సౌకర్యాలను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అంతేకాకుండా కళాశాలలో కమ్యూనికేషన్ స్కిల్స్, అర్థమెటిక్, రీజనింగ్, క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ తరగతులకు హాజరై నైపుణ్యాలను పెంపొందించుకుని విద్య ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ డాక్టర్ టి. అమర్నాథ్ రెడ్డి ని కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్ .నాగేంద్ర, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ క్రికెట్ స్టేడియంలో అత్యాధునిక పిచ్ రోలర్ ప్రారంభించిన జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్



**కడప మార్చి 17:-** నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయం సమీపంలోని పోలీస్ క్రికెట్ స్టేడియం లో అత్యాధునిక పిచ్ రోలర్ ను జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ప్రస్తుతమున్న పిచ్ ను క్రికెట్ టోర్నమెంట్ లకు అనుకూలంగా తీర్చిదిద్దే ప్రక్రియ లో భాగంగా రోలర్ ను తెప్పించారు. రోలర్ కు జిల్లా ఎస్.పి పూజ నిర్వహించి స్వయంగా డ్రైవ్ చేసి పరిశీలించారు. వర్షానికి గ్రౌండ్ తడవకుండా ఉంచేందుకు వీలుగా ఏర్పాటు చేసిన వాటర్ ప్రూఫ్ గ్రౌండ్ షీట్ ను జిల్లా ఎస్.పి పరిశీలించారు. నిరంతరం విధుల్లో ఉండే పోలీస్ సిబ్బంది క్రీడల ద్వారా నూతనోత్తేజం పొందవచ్చని, స్టేడియం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబుదమాట్లాడుతూ పోలీస్ సిబ్బంది కానివారైన ఇతరులు కూడా స్టేడియం ను అద్దె ప్రాతిపదికన ఉపయోగించుకోవచ్చని, వివరాలకు 9121100641 లేదా 9000144343 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య ఆర్.ఐ లు టైటస్, ఆనంద్, వీరేష్, శ్రీశైల రెడ్డి, శివరాముడు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయంగా కక్ష సాధింపు దోరణితో అంగన్వాడి వర్కర్లను ఇబ్బంది పెడుతున్న చాపాడు సిడిపిఓపై చర్యలు తీసుకోవాలి

**● యూనియన్ గౌరవాధ్యక్షులు మనోహర్ డిమాండ్**



**కడప మార్చి 17:-** ఐసిడిఎస్ పరిధిలో మైదుకూరు ప్రాజెక్టు, జీవి సత్రం సెక్టార్ గల్లా వాళ్ళ పల్లెలో అంగన్వాడి టీచర్ గా పని చేస్తున్న శ్రావణిని ఫేక్ రిపోర్టు ఇచ్చి మెమోల పేరుతో మానసికంగా , రాజకీయ కక్ష సాధింపుల ధోరణితో ఇబ్బందులు గురిచేస్తున్న చాపాడు సిడిపిఓపై చర్యలు తీసుకోవాలని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు మనోహర్ ఒక ప్రకటనలో జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ నోటిఫికేషన్ వచ్చే నాటికి పాస్ అయిందని గుర్తు చేశారు. జూన్లో నోటిఫికేషన్ వచ్చిందన్నారు , ఏప్రిల్ , మే నెలలో పాస్ అయిన సర్టిఫికేట్ జత చేశారన్నారు. అయితే రాజకీయ కక్ష సాధింపుల నేపథ్యంలో వాళ్ల మామ రాజకీయంగా ఉన్నాడనే కోపముతో శ్రావణిని మెమోల పేరుతో ఇబ్బందులు గురి చేయడం సరైనది కాదని తెలిపారు. అంతేకాకుండా మైదుకూరు సిడిపిఓ ఒరిజినల్ అని సర్టిఫికెట్ ఇస్తే ,అందుకు భిన్నంగా చాపాడు సిడిపివో ఫేక్ ఈయడం అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. చిన్నపాటి ఉద్యోగులతో ఆడుకోవడం సరైనది కాదని తెలిపారు .ఇప్పటికైనా శ్రావణిని ఇబ్బంది పెడుతున్న చాపాడు సిడిపిఓపై విచారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . తప్పుడు రిపోర్ట్ ఇచ్చిన చాపాడు సీడీపీఓ పై జిల్లా కలెక్టర్ కి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు అప్పటికి పరిష్కారం కాకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# ఎమ్మెల్సీ సోము వీర్రాజును సత్కరించిన బిజెపి నాయకులు



**మంగళగిరి మార్చ్ 17:** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సోము వీర్రాజు ఎమ్మెల్సీగా నియమితులైన సందర్భంగా సోమవారం తాడేపల్లిలోని సోము వీర్రాజు నివాసంలో బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువా తో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర చేనేత సెల్ కన్వీనర్ జగ్గారపు శ్రీనివాసరావు, బిజెపి గుంటూరు జిల్లా ఓబీసీ అధ్యక్షులు తుల్లిమిల్లి రామకృష్ణ, బిజెపి మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్, బిజెపి కిసాన్ మోర్చా గుంటూరు జిల్లా అధ్యక్షులు తుల్లిమిల్లి శ్రీనివాసరావు, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోవెల కారు రాకేష్ జి, బిజెపి మంగళగిరి పట్టణ అధ్యక్షులు మునగాల నాగేశ్వరరావు, బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు కాంద్రు భాను కిషోర్ ,సీనియర్ కార్యకర్త దామర్ల దుర్గారావు పాల్గొన్నారు.

# డిక్లరేషన్ ఫామ్ అందుకున్న టీడీపీ ఎమ్మెల్సీ బీటీ.నాయుడు



**విజయవాడ మార్చి 17:-** ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల రెండోవ సారి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా ఎకగ్రీవంగా ఎన్నికైన ఎమ్మెల్సీ బీటీ.నాయుడు కి డిక్లరేషన్ ఫాం(ధృవీకరణ పత్రం) ను ఎన్నికల అధికారి వనితా రాణి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మరోమారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకి, మంత్రి నారా లోకేష్ కి, రాష్ట్ర ప్రభుత్వ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, విప్ లు కంచర్ల శ్రీకాంత్ చౌదరి, వెంపాడ చిరంజీవి మరియు టీడీపీ ఎమ్మెల్సీ లు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, దువ్వారపు రామారావు, పరుచూరి అశోక్ బాబు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సంఘమును బలోపేతం చేయాలి

**- జిల్లా అధ్యక్షులు పత్తూరు గురుస్వామి**



**కడప మార్చి 17:-** నాయి బ్రాహ్మణ కులమును అన్ని విధాల బలోపేతం చేయాలని నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు పత్తూరు గురుస్వామి అన్నారు. కడప నగరం తన సొంత కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు చాలా ఇబ్బందులకు గురువుతున్నారని వారిని అన్ని విధాల ఆదుకోని అభివృద్ధి చెందేలా చూడాలన్నారు. తన విద్యావంతుడైన సభలతో ఎంతో కొంత మా కులానికి తోడ్పాటు ఇవ్వాలని తను నాయి బ్రాహ్మణ సంఘం పెట్టడం జరిగిందన్నారు. మా కులంలో కొంతమంది ఉద్యోగస్తులను కలిసి మన కులానికి ఎంతో కొంత సహాయ పడాలని కోరడం జరిగిందన్నారు. దానికి అందరూ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. నాయి బ్రాహ్మణులకు సేవ చేయాలని నాయి బ్రాహ్మణ సంఘం పెట్టడం జరిగిందన్నారు ఎం సి గురప్ప, గంగయ్య, ఆదినారా యణ, శ్రీరామ్ నాయి బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

# ఎం డి హెచ్ నవీద్ నుంచి ప్రాణహానే: అమీన్ ఆసిఫ్

**కడప మార్చి 17:-** ఎండిహెచ్ టీవీఎస్ షోరూం అధినేత నుంచి తమకు ప్రాణహాని ఉందని అమీన్, ఆసిఫ్ లు పేర్కొన్నారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము రాయచోటి మోటార్ వెహికల్ షోరూమ్ నందు పనిచేస్తున్నామని తెలిపారు. తమపై అవినీతి ఆరోపణలు చేసి డాక్యుమెంట్లు, చెక్కులు తీసుకున్నారని తెలిపారు. ఈ విషయం తెలిసి తమతల్లి మరణించిందని ఆవేదన వ్యక్తపరిచారు. గత మూడు నెలల నుంచి వేధింపులు ఎక్కువయ్యాయి బెదిరింపులకు పాల్పడుతున్నాడని తెలిపారు. ఇప్పటికే చెక్ బౌన్స్ కేసు పెట్టి వేధిస్తున్నారని పేర్కొన్నారు. ఇంటిలో ఆడవారిపై కూడా కేసులు వేసి వేధిస్తామని వారు వాపోయారు తాము ఇతరుల నుంచి 30 లక్షల రూపాయలను తెలిపారు దానిని అడిగినందుకు తమపై కేసులు పెడుతున్నారని తెలిపారు అంతేకాక తమపై దాడికి ప్రాణహానికి కూడా దయవుంచి మాకు రక్షణ కల్పించాలని అధికారులను ప్రజలను కోరుతున్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మంగళవారం, 18 మార్చి 2025



## గుండెపోటుతో ఆశాది కళాకారుడు రామ మోహన్ మృతి



**ఓబులవారిపల్లి మార్చి 17:-** ఓబులవారిపల్లి మండలం సదరు పంచాయతీ లోని పుటిక వారి పల్లి గ్రామానికి చెందిన వియ్యాల రామ్మోహన్ ఆశాది కళాకారుడు ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు గత కొన్ని రోజులుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది వారి కుటుంబం మొత్తం గంగ జాతరలు ఏకవీర గంగమ్మ జాతరలు చేయిస్తూ పెద్దలు మృతి చెందడంతో ఆయన బాధ్యత తీసుకొని మత పది సంవత్సరాలుగా పలు జాతరలో పాల్గొంటూ పలు కార్యక్రమాల చేపడుతూ పలువురు శాత మంచి పేరు తెచ్చుకొని పొందుతు న్నారు ఆయన మృతి బాధాకరమని పలువురు నాయకులు పార్టీలు కతీతంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు

## చలివేంద్రం ఏర్పాటు చేసిన తహశీల్దార్,సి,మునివేలు



**బొమ్మనహల్ మార్చి 17:-** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు మంచినీటి చలివేంద్రం కేంద్రాన్ని మండల తహశీల్దార్ సి.మునివేలు ప్రారంభించారు, జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు, వివిధ రకాల సమస్యలతో,మండల కార్యాలయానికి,విచ్చేయుచున్న ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఎండ కాలం,కావస్తున్న,సందర్భంగా,భానుడి ప్రభావం ఎక్కువ ఉండటంతో, ప్రజలు దాహం తీర్చే విషయంలో దృష్టిలో ఉంచుకొని, ఇ యొక్క మంచినీటి చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో, డిప్యూటీ తహశీల్దార్,ఆర్.ఐ, వీఆర్వోలు,ప్రజలు పాల్గొన్నారు,

## ప్రశాంతంగా ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు

### తొలిరోజు 12 మంది విద్యార్థులు గైర్హాజరు



**ప్రొద్దుటూరు మార్చి 17:-** రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నుండి ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు ప్రొద్దుటూరు లో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణంలో ఏర్పాటు చేసిన 23 సెంటర్లకు గానూ 3770 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి వుండగా 3758 మంది హాజరవ్వగా 12 మంది గైర్హాజరయ్యా రని విద్యాశాఖ అధికారులు తెలిపారు. కాగా తొలి రోజు విద్యార్థులు కాస్త త్వరగా సెంటర్ వద్దకు చేరుకుని, వారి రూమ్ ను సరి చూసుకోని పరీక్ష రాశారు. తొలి రోజు ఎక్కడా కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు.

## శివోహం సేవలు నిరాటంకంగా సాగాలి

**ప్రొద్దుటూరు మార్చి 17:-** శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారి సేవలు నిరాటంకంగా సాగాలని పట్టణానికి చెందిన గురు శంకర్ రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నప్రసాద సేవలో భాగంగా ఆయన, భార్య విజయ, కుమార్తెలు రిషిత, సుమ, మనమడు వెంకట సాయి చరణ్ రెడ్డి సహకారంతో అన్నప్రసాద సేవ నిర్వహించారు. దాదాపు 600 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. శివోహం అన్నప్రసాద సేవా సంఘం అధ్యక్షులు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, విజయకుమార్, లింగారెడ్డి, కల్లూరు ప్రభాకర్ రెడ్డి, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల, ఉద్యోగస్థుల జీవితాలతో ఆటలు ఆడుతున్న విద్యాసంస్థలు



**శేరిలింగంపల్లి మార్చి 17 :-** ప్రపంచంలో ఎక్కడైనా సరే ఒక సాధారణ వ్యక్తిని అతిశక్తివంతంగా మార్చే ఆయుధం విద్య ఒక్కటే.. అందుకే బడులను గుడులతో పోలుస్తారు. ఎందుకంటే గుడికి వెళ్లడం కంటే కూడా రోజు బడికి వెళ్లడం వల్ల ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నిండుతాయి. అయితే ఎంతోమంది విద్యార్థుల జీవితాలను మార్చడానికి కొన్ని విద్యాసంస్థలు అహర్నిశలు పాటుపడుతుంటే.. అదే చదువు పేరుతో విద్యార్థుల భవిష్యత్తును, చదువు చెప్పే గురువుల జీవితాలను నాశనం చేసే దిశగా కొన్ని విద్యాసంస్థలు ప్రయత్నిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ , అయ్యప్ప సొసైటీ లో ఉన్న ఒక విద్యాసంస్థ ఐఐటీలు, ఐఐఎం లు చదివిన ఉపాధ్యాయులు మా సంస్థలో చదివే విద్యార్థులకు విద్యాబోధన చేయడానికి వచ్చారని విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి వారి వద్ద నుండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ అక్కడ చదువుకునే విద్యార్థులకు సరైన తరగతులు నిర్వహించకుండా, వసతులు కల్పించకుండా విద్యార్థుల భవిష్యత్తును కాలరాసే ప్రయత్నం చేస్తున్నారు. అదేవిధంగా అక్కడ పనిచేసే గురువులకు కూడా సరైన వేతనాలు ఇవ్వకుండా వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అక్కడ పనిచేసే విద్యా బోధకులు మరియు విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఆ విద్యా సంస్థకి ప్రభుత్వం తరఫున సరైన అనుమతులు లేవని ఫైర్ యాక్సిడెంట్ అయితే నిర్మూలించాల్సిన విధానం సరిగా లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దయచేసి విద్యాసంస్థలకు సంబంధించిన ప్రభుత్వ అధికారులు ఎటువంటి అనుమతులు లేని ఆ విద్యా సంస్థపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని విద్యార్థులు మరియు గురువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## దివ్యాంగులకు వసతి గృహాలు మంజూరు చేయాలి: వికలాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర అధ్యక్షులు రంగారెడ్డి



**అన్నమయ్య జిల్లా మార్చి 17:** అన్నమయ్య జిల్లాలో నివసిస్తున్న దివ్యాంగులకు వసతి గృహాలు మంజూరు చేయాలనీవికలాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర అధ్యక్షులు వి. రంగారెడ్డి అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ నీ సోమవారం వినతి పత్రం ఇచ్చి వినతిపత్రంలో కోరారు ఈ వినతి పత్రంలో దివ్యాంగుల డిమాండ్లు మొదట దివ్యాంగులకు వసతిగృహము, నియోజకవర్గాలుగా వికలాంగులకు కాలనీ మంజూరు చేసి అదేవిధంగా వారికి ఇండ్లు కట్టించి ఇవ్వాలని మూడు ఫ్రీ బస్సు సౌకర్యం, సర్టిఫికెట్ ఉన్న ప్రతి ఒక్క వికలాంగునికి కూడా త్రీపాస్ మంజూరు చేయాలని అదేవిధంగా రాష్ట్రంలో ఉండబడినటువంటి వికలాంగుల అందరికీ కూడా ఈ పథకాలు మంజూరు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం కానీ రాష్ట్ర ప్రభుత్వం కానీ వికలాంగుల కుటుంబాల పైన దయాదర్శనాలు ఉంచి వీరికి అన్ని సౌకర్యాలు కల్పించాలని, డాక్రా గ్రూపుల మాదిరిగా గ్రూపులు ఎవరైతే కొనసాగిస్తున్నారు వారికి వడ్డీ లేని రుణం మంజూరు చేసి షూరిటీ లేకుండా ఇచ్చే విధంగా ప్రభుత్వాలు చర్య తీసుకోవాలని ఈ వినతి పత్రంలో ఆయన కోరారు వినతి పత్రం స్వీకరించిన తర్వాత కలెక్టర్ సానుకూలంగా స్పందించి మున్సిపల్ ఆఫీసర్ తో మాట్లాడి వీరికి వసతి కలిగే విధంగా మీ పరిధిలో ఉండబడినటువంటి వసతి గృహాన్ని వారికి చూపించి వారికి న్యాయం చేయాలని ఈ సమావేశంలో కలెక్టర్ స్పందించినట్లు రంగారెడ్డి తెలిపారు

## సిఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలి

- రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కారం పూర్తి

### కావాలి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు మార్చి 17:-** సిఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీల పరిష్కారంలో జాప్యం చేయకూడదని, పెండింగ్ లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. పత్తికొండ ఆర్డీఓకు సంబంధించి 10, సబ్ కలెక్టర్ ఆదోని కి సంబంధించి 16, కర్నూలు ఆర్డీఓకు సంబంధించి 15, డిఎస్ఓకు సంబంధించి 3, ఎడి సర్వే కు సంబంధించి 2, డీఆర్డిఎ పిడి కు సంబంధించి 2, జిల్లా పరిషత్ సీఈఓ, డిఎంహెచ్ఓ, డి పి ఓ, గిరిజన సంక్షేమ శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, జిల్లా రిజిస్ట్రార్, హౌసింగ్ పిడి లకు సంబంధించి ఒక్కొక్క దరఖాస్తు పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే వీటిని పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ లో ఎక్కువగా పెండింగ్ ఉన్నాయని, పరిష్కారంపై శ్రద్ధ చూపాలని, జాప్యం చేయకూడదని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, ఆర్డీవో లను ఆదేశించారు.ఈ అంశంపై సంబంధిత అధికారులతో మాట్లాడి, వేగంగా పరిష్కరించే విధంగా దృష్టి సారించాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కారం పూర్తి కావాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆదేశించారు.రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలకు సంబంధించి కృష్ణగిరి తహసిల్దార్ వద్ద 43, కర్నూలు ఆర్డీఓ వద్ద 37, పత్తికొండ ఆర్డిఓ వద్ద 12, మద్దికెర తహసిల్దార్ వద్ద 11, ఓర్వకల్లు తహసిల్దార్ వద్ద 9 అర్జీలు పెండింగ్ లో ఉన్నాయని, అలాగే మిగిలిన మండలాల్లో కూడా సింగిల్ డిజిట్ లో పెండింగ్ ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహశీల్దార్లను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బికె.వెంకటేశ్వర్లు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి ముఠా అరెస్ట్

- కాలేజీ యువకులు విద్యార్థులు టార్గెట్గా గంజాయి విక్రయం
- 9 మంది నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- సుమారుగా రెండు కిలోల గంజాయి స్వాధీనం
- గంజాయి మీద ఉక్కుపాదం మోపుతున్న మంగళగిరి గ్రామీణ పోలీసులు
- మంగళగిరి గ్రామీణ సిఐ శ్రీనివాసరావు
- మంగళగిరి గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్



**మంగళగిరి మార్చి 17:-** గంజాయి విక్రయించిన సేవించిన చట్ట ప్రకారం కట్టిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వరసగా మూడు కేసులు నమోదు అయితే పీడీ యక్ట్ లు నమోదు చేయడం జరుగుతుందని మంగళగిరి గ్రామీణ సీఐ వై శ్రీనివాసరావు, గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ హెచ్చరించారు.మంగళగిరి మండల పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ముఠా సభ్యులను మంగళగిరి గ్రామీణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ సీఐ వై శ్రీనివాసరావు మాట్లాడుతూ మంగళగిరి మండలం కాజా గ్రామానికి చెందిన యువకులు గత కొంతకాలంగా గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందిన మేరకు పోలీసులు టీములుగా ఏర్పడి కాజా గ్రామంలో నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కాజా గ్రామ పరిధిలోని నంబూరు కెనాల్ వద్ద యువకులు గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ మరియు పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని యువకులను అదుపులోకి తీసుకున్నారని ఆయన తెలిపారు. పదిమంది యువకులలో ఒక యువకుడు పరారవ్వగా 9 మందిని స్టేషన్కు తరలించి వారి వద్ద నుంచి సుమారుగా 95 వేల విలువ కలిగిన ఒక కేజీ 900 గ్రాముల గంజాయిని, ఒక స్కూటీని స్వాధీన పరుచుకున్నట్లు ఆయన తెలిపారు. ఒరిస్సా రాష్ట్రంలోని ఇచ్చాపురం కొండ ప్రాంతాలకు వెళ్లి అక్కడ నుంచి చిలకలపూడి భాను ప్రసాద్ అనే వ్యక్తి గంజాయిని తీసుకువచ్చి చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసి చుట్టుపక్కల ప్రాంతాలలో 20 గ్రాముల బరువున్న ప్యాకెట్ను అమ్ముతున్నాడని ఆయన తెలియజేశారు. ఒక ముఠాగా ఏర్పడి గంజాయి విక్రయాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వీరి లో కొంతమంది పై చట్టంలో కొన్ని కేసులు ఉన్నట్లు ఆయన తెలిపారు. యువకులను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కేసు దర్యాప్తులో డి శ్యామ్, సిహెచ్ శేఖర్ బాబు, చలమారావు, సాగర్ బాబు, రాము, వేమన్న కుమార్, సురేష్, పాల్గొన్నారు.

## ప్రతి గర్భిణీ స్త్రీ మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలి



**ప్రొద్దుటూరు మార్చి 17 :-** ప్రతి గర్భిణీ స్త్రీ మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని ప్రముఖ న్యాయవాది సి.వి.జయలక్ష్మి తెలిపారు. సోమవారం సూపర్ బజార్ రోడ్డులోని కాళహస్తయ్య వీధి అంగన్వాడి కేంద్రం నిర్వాహకురాలు కల్పన సహాయంతో ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో సి.వి. యస్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ మరియు సి.వి.యస్ చారిటబుల్ ట్రస్టు వారి సహకారంతో దాదాపు 20మంది గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదరణ సంస్థ గౌరవాధ్యక్షులు చిప్పగిరి ప్రసాద్, గౌరవ సలహాదారు సి.వి.సుబ్బారావు, సి.డి.పి.ఓ. హైమావతి, ప్రముఖ న్యాయవాది సి.వి.జయలక్ష్మి విచ్చేశారు. ఈ సందర్భంగా చిప్పగిరి ప్రసాద్ మాట్లాడుతూ స్త్రీ జీవితంలో శ్రీమంతం అనేది జీవితంలో మరచిపోలేని ఘట్టమనీ తెలిపారు. సి.వి. సుబ్బారావు మాట్లాడుతూ ప్రపంచంలో నే తల్లికి ఎంతో గొప్ప విలువ గౌరవం ఉన్నదని పేదరికంలో ఉన్న వారు కూడా ఎంతో కష్టపడి ఉన్నతమైన స్థానాలలో ఉన్నారని తెలిపారు. సామూహిక శ్రీమంతం కార్యక్రమం చేయడానికి ముందుకు వచ్చిన సి వి. యస్ గ్రూప్స్ మరియు ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ వారిని అభినందించారు. అలాగే ప్రముఖ న్యాయవాది సి. వి. జయలక్ష్మి మాట్లాడుతూ తమ తల్లితండ్రుల తరపున సేవా కార్యక్రమాలు చేయాలన్న సంకల్పంతోనే సమాజ సేవ చేస్తున్నామని తెలిపారు. అలాగే ప్రతి గర్భిణీ స్త్రీ మంచి పౌష్టిక ఆహారం తీసుకుంటే వారి బిడ్డలు ఆరోగ్యంగా పుడతారని తెలిపారు.

## ఓబులవారిపల్లిలో వ్యక్తిపై దాడి కేసు నమోదు

### ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: పలువురు పైన బైండ్ వర్ కేసులు

**ఓబులవారిపల్లి మార్చి 17 :-** మండల కేంద్రమైన ఓబులవారిపల్లి గ్రామంలో ఆదివారం ఉదయం 10 గంటలకు బ్రాందీ షాపు వద్ద కొవ్వూరు శివ అనే వ్యక్తిపై ఓబులవారిపల్లి గ్రామానికి చెందిన పంద%శీ%. అనిల్ కుమార్ రెడ్డి మరికొందరితో శివాపై దాడి చేయడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఓబులవారిపల్లి ఎస్సై వెంటనే దాడి చేసిన వారిని అదుపులోకి తీసుకొని వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఈరు వర్గీలు పైన యువకుల పైన బైండూరు కేసులు నమోదు చేసి కౌన్సిలింగ్ ఇచ్చారు దాడులు పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకొని నాన్బెయిల్ కేసులు పెట్టి చట్ట పరంగా శిక్షిస్తామన్నారు ఆయన కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి భార్య భర్తలు మధ్యస్థం విషయంలో కొవ్వూరు శివ తల దూర్చారని దురుసుగా మాట్లాడారని అందువల్లే యువకులు సునీల్ కి సంబంధించిన బంధువులు దాడి చేశారని ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి చట్టబద్ధం నా శిక్షించాలి తప్ప వ్యక్తిగతంగా దాడులకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు స్థానికులు వివరాల మేరకు సినిమా పకీలో రౌడీయిజం చేస్తూ శివాపై పిడుగులు వర్షం కురిపించి దారుణంగా దాడి చేసి గాయపరిచారని శివా కుటుంబ సభ్యులు జనసేన నాయకులు విమర్శించారు ఇలాంటివి పునరావృతం కాకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని ఇవి చదివిసిలికి గాలివానలా మారకుండా పోలీసులు జాగ్రత్తలు పాటించాలని పలువురు నాయకులు పార్టీలు కూ కతీతంగా రేఖలు జారీ చేస్తున్నప్పటికీ పోలీసులు గట్టి చర్యలు తీసుకుని దాడి చేసిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని దాడి చేసిన వారిని అదుపులోకి తీసుకొని చర్యలు తీసుకున్నామని ఓబులవారిపల్లి ఎస్ఐ తెలిపారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు



# వెన్నాడుతున్న ఉక్రెయిన్ యుద్ధం నీడలు !

ఇప్పటికే అంతా సద్దుమణిగిందనుకుంటున్న తరుణంలో ఉక్రెయిన్ యుద్ధం ప్రంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసింది. పుతిన్ తగ్గినట్లు తగ్గి..యుద్ధం ముగిస్తున్నామని ప్రకటించినా,యుద్ధజ్వాలలు ఆగడం లేదు. వరుసగా ఉక్రెయిన్‌పై తాజా డ్రోన్ దాడులు పుతిన్ యుద్ధకాంక్షను తెలియచేస్తున్నాయి. యుద్ధ నివారణకు ట్రంప్ మధ్యవర్తిత్వం పనిచేయడం లేదని గుర్తించాలి. ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచ దేశాలను తలాకుతలం చేస్తోంది. పుతిన్ హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచ దేశాధినేతలంతా ముందు రష్యాతో చర్చించి యుద్ధాన్ని అంతమొందించే చర్యలకు దిగకుండా రెచ్చగొట్టే చర్యలకు దిగుతూ రావడంతో ఇది రావణకాష్టంలా తయారయ్యింది. దీంతో ఉక్రెయిన్‌ను మరింతగా రెచ్చగొట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో ప్రపంచ దేశాలపై వంటనూనెలు, పెట్రో ధరలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ క్రమంలో ట్రంప్ పగ్గాలు చేపట్టిన తరవాత ముందుగా ఉక్రెయిన్ యుద్ధాన్ని నిరోధించడానికి పూనుకున్నారు. రష్యా ను కూడా ఒప్పించారు. అయితే దాడులు కొనసాగడం ఆందోళనకరంగా తయారయ్యింది. ప్రధానంగా ఇప్పటికే ఉక్రెయిన్ భారీగా నష్టపోయింది. అలాగే రష్యాకూడా నష్టపోయింది.ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అతలాకుతలం అయ్యాయి. అందువల్ల ప్రపంచ దేశాల నేతలు ఇప్పుడు మరింత బాధ్యతగా వ్యవహరించాలి. ప్రపంచ సంక్షోభాన్ని నివారించగలగాలి. అందుకు ఇగోలు పక్కన పెట్టి ముందుకు రావాలి. ఉక్రెయిన్ యుద్ధాన్ని నివారించాలి. అమెరికా తదితర దేశాలు ఇంకా ఉక్రెయిన్‌ను రెచ్చగొట్టే యత్నాలను ఆపాలి. అప్పుడే ప్రపంచ దేశాలకు శాంతి కలుగుతుంది. మూడో ప్రపంచ దేశాలు మరింత దెబ్బతినకుండా చూడాలి. ఉక్రెయిన్ యుద్ధసంక్షోభ ఫలితంగా ఇంధన ధరలు పెరిగిన ప్రభావం ఎరువుల ఉత్పత్తిపై కనిపిస్తుందని పరిశోధకుల అంచనా. ఇలాగే యుద్ధం కొనసాగితే ఆహార సంక్షోభం కూడడా పెరుగుతుంది. దీనిని నివారించకుంటే తీవ్ర పరిణమాలు ఉంటాయన్న హెచ్చరికలు వస్తున్నాయి. ఉక్రెయిన్ యుద్ధ ఫలితంగా ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్, వంటచమురు ధరలకు రెక్కలు వచ్చాయి. త్వరలో ఈ ప్రభావం ప్రపంచ ఆహార వ్యవస్థపై పడుతుందని ఆందోళనలున్నాయి. తాజాగా ఈ ప్రభావం ఎరువుల ఉత్పత్తిపై పడుతుందని, దీంతో ఒక్కమారుగా వీటి ధరలు పెరిగి పంట ఉత్పత్తి భారీగా క్షీణిస్తుందని అంచనా వేస్తున్నారు. ఎరువుల ఉత్పత్తి తగ్గడం తత్ఫలితంగా ఆహార పదార్థాల ఉత్పత్తి తగ్గడం కలిసి అంతిమంగా ప్రపంచ ఆహార భద్రతను ప్రమాదంలోకి నెడతాయని ప్రపంచం ఆందోళన చెందుతోంది. ఆయాదేశాల ప్రభుత్వాలు తక్షణం తగిన చర్యలు తీసుకోకపోతే చాలామంది కరువు రక్కసికి బలికాక తప్పదని నిపుణుల హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మనదేశంలో ప్రజలను బతికించుకోవాలంటే ప్రభుత్వాలు ముందుగా మేలుకొని ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టడం, దేశీయంగా ఎరువుల ఉత్పత్తిని పెంచడం, పేదరిక రేఖకు దిగువన ఉన్నవారికి తగినంత ఆహార భద్రత కల్పించడం, సరిపడా ఆహారధాన్యాలను సమీకరించి నిల్వ చేసుకోవడం తదితర చర్యలు చేపట్టాలని సూచించారు. ఇంధన ధరల పెరుగుదల అమ్మోనియా ఉత్పత్తిపై ప్రభావం చూపనుంది. అలాగని ఎరువులు తక్కువగా వాడితే దాని ప్రభావం దిగుబడి, నాణ్యతపై పడుతుంది. ఇంధన ధరల పెరుగుదల ప్రభావంతో ఎరువుల రేట్లు విపరీతంగా పెరిగి ఉంటాయి. దీనివల్ల రైతు తక్కువగా ఎరువులు కొనుగోలు చేయడం జరగవచ్చని, ఇది కమతంలో పంట దిగుబడి తగ్గడానికి దారితీస్తుందని విశ్లేషించారు. ప్రపంచ ఎరువుల ఉత్పత్తికి అవసరమైన ముడి పదార్దాల సరఫరా అత్యధికంగా రష్యా, ఉక్రెయిన్ నుంచి జరుగుతుంది. యూరప్‌లో అతిపెద్ద ఎరువుల ఉత్పత్తిదారైన యారా కంపెనీ అవసర ముడిపదార్థాలను ఉక్రెయిన్ నుంచి కొంటుంది. సంక్షోభం కారణంగా ఉక్రెయిన్ పతనమవడం, రష్యాపై ఆంక్షలు విధించడం ముడిపదార్దాల సరఫరాపై ప్రభావం చూపనున్నాయి. బెలారస్, రష్యాలు ప్రపంచ పొటాషియం ఉత్పత్తిలో మూడోవంతును ఉత్పత్తి చేస్తున్నాయి. ఎరువుల తయారీలో పొటాషియం కూడా కీలకపాత్ర పోషిస్తుంది. మొత్తంగా ట్రంపం ఇప్పుడుఉన్న పరిస్థితులను దారికి తెచ్చే ప్రయత్నాలు తీవ్రంచేయాల్సి ఉంది. రషా-ఉక్రెయిన్ యుద్ధం అగితే తప్ప సాధారణ స్థితికి వచ్చేలా లేదు. ప్రపంచల ఏదాలపై తీవ్ర ప్రబావం చూపుతున్న ఈపరిణమాలను ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలి. ప్రధానంగా భారత ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతోంది. ద్రవ్యోల్బణం కట్టడి కావడం లేదు. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. దేశీయంగా వంటనూనెలకు ప్రోత్సాహం దక్కడం లేదు. దేశీయంగా ఆహారధాన్యాల స్వయం సమృద్ధి సాధించినా దిగుబడులపై ఆధారపడడంతో మనదేశం భారీ మూల్యం చెల్లించుకుంటోంది. ఈ దశలో మన పాలకులు గట్టి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. దేశీయంగా పంటలకు ప్రోత్సాహకాలు పెంచాలి. పంటించిన పంటలను గిట్టుబాటు ధరలు ఇచ్చి కొనుగోలు చేయాలి. వీటిని ప్రజలకు తక్కువ ధరలకు సరఫరా చేయగలగాలి. అప్పుడే దేశంలో ఆర్థికవ్యవస్థ బలోపేతం కాగలదు. ప్రజలకు ఆహారపదార్థాలు అందుబాటులోకి రాలవు. అందుకు కఠిన చర్యలు తీసుకుని ముందుకు సాగితే మన ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకోగలదు.



# జిల్లాలో ఏటా గడ్డు పరిస్థితులే...

- పంటలు పండించినా దక్కని ధరలు
- పసుపు రైతులను పట్టించుకోని పాలకులు



**నిజామాబాద్,మార్చి17:** వ్యవసాయమే ప్రధాన జీవనాధారమైన జిల్లాలోని రైతులకు యేటా గడ్డ పరిస్థితులే ఎదురవుతున్నాయి. ఏటా అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు. ఓ యేడు నష్టం వచ్చినా.. మరో యేడు లాభం రాక పోతుందన్న అతి ధీమాతో పంటలను సాగు చేస్తున్న రైతన్నలను అతివృష్టి, అనావృష్టి, చీడపీడల బెడద, మద్దతుధర కరువై గోస పడుతున్నారు. ప్రస్తుతం పసుపు ధరలు రైతులను దెబ్బతీసాయి. పసుపు బోర్డు ఏర్పాటు చేసినా పెద్దగా లాభం లేదని రైతులే వాపోతున్నారు. దీనిపై అధ్యయనం చేయల్సి ఉంది. పసుపు రైతులు ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. వ్యవసాయం తప్ప మరే ఇతర రంగంలోనూ పరిజ్ఞానం లేకపోవడంతో గత్యంతరం లేక సాగు పనులనే నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. జిల్లాలో ప్రధానంగా పత్తి, సోయా, కంది, శనగ పంటలను సాగు చేస్తుంటారు. జిల్లావ్యాప్తంగా లక్షా 42వేల మంది రైతులు ఉన్నారు. మొత్తం 5లక్షల 75వేల ఎకరా ల సాగుభూమి అందుబాటులో ఉంది. మరో లక్షా ఎకరాల వరకు పోడు భూమి ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. జిల్లాలో ఎక్కువగా వర్షాధార పంటలనే పండించడంతో.. యాసంగిలో సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోతోంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు, రైతుబీమా పథకా లు అన్నదాతకు అండగా నిలుస్తున్నా.. బిందుసేద్యం, చిన్న నీటి పథకాలపై నిం దూ నిర్లక్ష్యమే కనిపిస్తోంది. అలాగే ఎరువులు, విత్తనాల ధరలపై నియం త్రణ లేకపోవడం, సబ్సిడీలను ఎత్తివేయడంతో పెట్టుబడి ఖర్చులు పెరిగిపోయి రైతన్నలు కుదేలవుతున్నారు. కౌలు రైతుల పరిస్థితి అయితే మరీ దయనీయంగా మారింది. కొనుగోళ్లకు కొర్రీలే..పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామని అధికార పార్టీ నేతలు ఆర్భాటాలు చేస్తున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం భిన్నమైన పరిస్థితులే కనిపిస్తున్నాయి. కొద్ది మొత్తంలో పంటలు కొనుగోలు చేయడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. పత్తి పంట కొనుగోళ్లలోనూ తేమశాతం పేరిట కోతలు విధించడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. అలాగే కంది పంట కొనుగోళ్లలోనూ అధికారులు ఇదే తీరును ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వ మద్దతుధర కంటే బయట మార్కెట్‌లోనే ధర ఎక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు. ప్రైవేట్ వ్యాపారులు మాత్రం వివిధ రకాలుగా కోతలు పెట్టి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులతో రైతుల కష్టమంతా దళారుల పాలే అవుతోందని అన్నదాతలు వాపోతున్నారు. పాలకులు మారినా.. జిల్లాలో రైతు ఆత్మహత్యలు మాత్రం ఆగడం లేదు. ప్రతియేటా పంట దిగుబడులు చేతికొచ్చిన సమయంలోనే ఎక్కువ మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దిగుబడి రాక కొందరు అప్పుల భారం పెరిగిపోవడంతో, మరికొందరు బెంగపెట్టుకొని ఉసురు తీసుకుంటున్నారు. గతంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కిసాన్‌సెల్‌ను ప్రారంభించినా.. ప్రస్తుతం మున్నాళ్ల ముచ్చటగానే మారింది. జిల్లాలో సాగునీటి వసతి అంతంత మాత్రంగానే కనిపి స్తోంది. రైతులు ఎక్కువగా వర్షాధార పంటలనే సాగు చేస్తు న్నారు. నీటి ఆధారంగా పండించే వరి పంట జిల్లావ్యాప్తంగా వెయ్యి ఎకరాల లోపే ఉందంటే నీటి వసతి ఏ మేరకు ఉందో తెలు స్తూనే ఉంది. జిల్లా వ్యాప్తంగా 5లక్షల 75వేల ఎకరాల సాగుభూమి ఉండగా.. కేవలం 2లక్షల 40వేల ఎకరాలకు మాత్రమే చెరువులు, బావులు, బోరుబావులు, కుంటలు, కాల్వలు, ప్రాజెక్టుల ద్వారా నీటి వసతి అందుతోంది. మిగితా ఎకరాలలో వర్షాధారం ద్వారానే పంటలు పండించాల్సి వస్తుంది. జిల్లాలో ప్రధానంగా సాత్నాల, మత్తడివాగు ప్రాజెక్టులు ఉన్నా.. వాటి కింద కాల్వల పరిస్థితి అధ్వానంగా తయారు కావడంతో సగం ఆయకట్టుకే నీరందించే పరిస్థితి ఏర్పడింది. గత కొన్నేళ్లుగా పెన్‌గంగా నదిపై నిర్మిస్తున్న కోర్టా-చనకా బ్యారేజీకి నిధుల కటకటతో పనులు అసంపూర్తిగానే నిలిచిపోయాయి. అలాగే ఇప్పటికీ కుప్టి ప్రాజెక్టు పునాదులు కూడా పడడం లేదు. ఇదిగో.. అదిగో అంటూ నేతలు ఊరిస్తూ వస్తున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలి: సంగెపు బొర్రన్న, రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడుఎన్నో ఇబ్బందులతో సతమతమవుతున్న జిల్లా రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి. ప్రభుత్వం ఒకపక్క రైతు ఆత్మహత్యలను నివారించామ ని చెబుతున్నా.. జిల్లాలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతూనే ఉన్నారు. సరైన పంట దిగుబడులు రాక కొందరు, చేసిన అప్పులు తీర్చలేక మరికొందరు ఉసురు తీసుకుంటూనే ఉన్నారు. అరకొరగా బీమా సొమ్మును అం దిస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందే తప్ప, రైతు ఆత్మహత్యల నివారణకు శాశ్వత పరిష్కారం చూపడం లేదు. అలాగే పండించిన పంటలను అమ్ముకునేందుకు కూడా రైతులు పడరాని పాట్లు పడాల్సి వస్తోంది.

# కొండగట్టులో ఏటా తాగునీటి ఎద్దడి

- వేసవిలో మరింత తీవ్రం కానున్న సమస్య



**జగిత్యాల,మార్చి17:** కొండపైన తాగునీటి సమస్య అత్యంత తీవ్రంగా ఉంది. యేటా హనుమాన్ జయంత్యుత్సవాలకు ట్యాంకర్ల ద్వారా నీరు తెప్పించాల్సిన పరిస్థితి ఉంది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కోనేరులో స్నానాలు చేద్దామంటే మురికి నీరు ఉండటంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రెండవ కోనేరును నిర్మించినా నీరు లేకపోవడంతో నిరుపయోగంగా ఉంది. శాశ్వత పరిష్కారం కోసం సంతల లొద్ది నుంచి నీటిని కొండపైకి తరలించాలని ప్రతిపాదనలు ఉన్నా నిధుల లేమితో వెనుకడుగు వేస్తున్నారు. ఎండాకాలంలోనైతే భక్తులు కొండపై కాలు పెట్టడానికి కూడా వీలు లేకుండాపోతుంది. ఆలయం చుట్టూ షెడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. మూత్రశాలలు, స్నానాల గదులు లేకపోవడంతో ఆరుబయటే మల విసర్జనతో పాటు స్నానాలు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఎండాకాలంలో ఈ సమస్య మరింత తీవ్రం అవుతోంది. కొండగట్టు అంజన్న దేవాలయంపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఇక్కడికి వస్తున్న భక్తులు ఆరోపిస్తున్నారు. యేటా భక్తులు పెరుగుతున్నా సౌకర్యాలు మెరుగుపడటం లేదు. యేటా లక్షలాది మంది భక్తులతో కిటకిటలాడే ఆలయం వద్ద భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీరు లేకపోవడంతో పాటు బస చేసేందుకు కనీస సౌకర్యాలు లేవు. దీక్షాపరులు నానా అగచాట్లు పడుతుంటారు. భక్తుల సౌకర్యార్థం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులు చేపట్టాలని ఆలయ అధికారులు ప్రతిపాదనలు పంపినా బుట్ట దాఖలయ్యాయి. కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధానంలో మాస్టర్ ప్లాన్ కాగితాలకే పరిమితమైంది. కొండపై వెలసిన ఆంజనేయ స్వామి దేవస్థానానికి దాదాపు 500 ఏళ్ల చరిత్ర ఉంది. నలుమూలల నుంచి భక్తులు వస్తుంటారు. యేటా ఇక్కడ చైత్ర పౌర్ణమి రోజున చిన్న హనుమాన్ జయంతి, పూర్వాభాద్ర నక్షత, వైశాఖ బహుళ దశమి రోజున పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహిస్తుంటారు. ఈ రెండు జయంతిలకు కొండగట్టుకు దాదాపు 6 లక్షల మంది దీక్షాపరులు వచ్చి స్వామివారిని దర్శించుకుని మాల విరమణ చేస్తారు. చిన్న హనుమాన్ జయంతి ఐదు రోజుల పాటు జరుగుతుండగా, 3.50 లక్షల మంది దీక్షాపరులు కొండపైకి వస్తుంటారు. పెద్ద హనుమాన్ జయంతి మూడు రోజుల పాటు జరుగుతుండగా, 2.50 లక్షల మందికి పైగానే భక్తులు వస్తుంటారు. దీనికి తోడు ప్రతి మంగళవారం, శనివారం భక్తుల రద్దీ ఎక్కువగానే ఉంటుంది. శ్రావణ మాసంలో భక్తుల తాకిడి చెప్పనలవి కాదు. ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని నాయకులు పేర్కొని ఆరేళ్లు అవుతున్నా ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. యేటా ఈ ఆలయానికి రూ.20 కోట్ల మేరకు ఆదాయం వస్తుందని అంచనా. ఆదాయం కూడా భారీగానే వస్తున్నా సర్కారు మాత్రం అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయడం లేదు. రూ.100 కోట్లతో కొండపైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు గతంలో ప్రతిపాదనలు కూడా తయారు చేశారు. కొండపైన ప్రధాన సమస్య వసతి గృహాలు లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు రాత్రి పూట బస చేసేందుకు ఎలాంటి సౌకర్యాలు లేవు. కొండగట్టుపైకి మరో ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులు ప్రతిపాదనలు కూడా తయారు చేశారు. అధికారులు, నాయకులు హడావిడి చేసి ఆరేడు మాసాలవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదు. దీంతో కొండగట్టు అంటేనే భక్తులు భయపడాల్సిన పరిస్థితి వస్తుంది.

# పర్యాటకులపై పైశాచికత్వం



దేశంలో కశ్మీర్‌నుంచి కన్యాకుమారి వరకు ఎన్నో చారిత్రక పర్యాటక ప్రాంతాలున్నాయి. వీటిని సందర్శించడానికి విదేశాల నుంచి కొన్ని వేల మంది పర్యాటకులు వస్తుంటారు. భారత పర్యాటకరంగం ప్రస్తుతం 250 బిలియన్ డాలర్ల ఆదాయంతో వర్ధిల్లుతుండగా, మరో పదేళ్లకు 523 బిలియన్ డాలర్ల వరకు వృద్ధి చెందుతుందని అంచనా. 2023లో విదేశీ పర్యాటకులు 9.24 మిలియన్ల మంది వరకు అరుదెంచగా, 2028 నాటికి ఈ సంఖ్య 30.5 మిలియన్లకు చేరుతుందని అంచనా. 2034 నాటికి జిడిపికి రూ. 43,25,000 వరకు ఆదాయం సమకూరుతుందని చెబుతున్నారు. ఈ అద్భుతమైన అంచనాలు సాకారం కావాలంటే స్వదేశీ, విదేశీ పర్యాటకులకు తగిన ఆతిథ్యం నుంచి భద్రత వరకు వివిధ సదుపాయాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. ఎలాంటి భయాందోళనలకు, అఘాయిత్యాలకు గురికాకుండా పర్యాటకులు స్వేచ్ఛగా, నిర్భయంగా చారిత్రక, సుందర ప్రదేశాలను సందర్శించే ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే పర్యాటకులు తమ జీవితాంతం ఈ జ్ఞాపకాలను గుర్తు పెట్టుకోగలుగుతారు. కానీ గత రెండు మూడేళ్లుగా విదేశీ పర్యాటకులపై ముఖ్యంగా మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుండడం భారత పర్యాటక రంగాన్ని అప్రతిష్ఠపాలు చేస్తున్నాయి. దక్షిణాదిలోని హంపీ విజయనగర సామ్రాజ్య చారిత్రక ఆనవాళ్లు ప్రపంచ చరిత్రలో చెప్పుకోదగినవి. 14 వ శతాబ్దం నుంచి 16 వ శతాబ్దం వరకు విజయనగర వైభవం వర్ధిల్లింది. ఆ సామ్రాజ్య పరిపాలకుల్లో శ్రీకృష్ణదేవరాయలు కీర్తి చిరస్మరణీయం. ఆనాటి కట్టడాల శిథిలాలను సందర్శించడానికి విదేశాల నుంచి విశేష సంఖ్యలో టూరిస్టులు వస్తుంటారు. ఈ నేపథ్యంలో మార్చి 6 వ తేదీ రాత్రి టూరిస్టులపై జరిగిన అఘాయిత్యం సంచలనం కలిగించింది. ఇజ్రాయెల్ నుంచి వచ్చిన టూరిస్టు యువతి, అమెరికా టూరిస్టు డేనియల్, నాసిక్‌కు చెందిన టూరిస్టు పంకజ్, ఒడిశాకు చెందిన బిబ్బాస్, స్థానిక హోమ్‌స్టే యజమానురాలు హంపీ సమీపంలో అనెగొంది ప్రాంతంలో మార్చి 6 వ తేదీ రాత్రి నక్షత్రాలను సందర్శించడానికి వెళ్లగా వీరిపై దుండగులు దాడి చేశారు. ఇజ్రాయెల్ టూరిస్టు యువతిపైన, హోమ్‌స్టే యజమానురాలిపైన ముగ్గురు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. వారి వద్ద ఉన్న రూ. 9500 నగదు, రెండు మొబైల్ ఫోన్లను కాజేశారు. ఈ బృందంలో ఉన్న ముగ్గురు పురుషులపై దాడి చేసి వారిని తుంగభద్ర కాలువలోకి తోసేశారు.డేనియల్, పంకజ్ ప్రాణాలతో బయటపడగా బిబ్బాస్ మృతదేహం తరువాత బయటపడింది. ఈ దుర్ఘటన హంపీ క్షేత్ర పర్యాటక చరిత్రలో విషాద ఘట్టంగా మిగిలింది. హంపీ సర్కిల్ ఆర్కియాలజీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం 202425 డిసెంబర్ వరకు 5.8 లక్షల స్వదేశీ టూరిస్టులు, 9357 మంది విదేశీ టూరిస్టులు హంపీని సందర్శించడానికి రాగా, వీరిలో ఇజ్రాయెల్, ఐరోపాకు చెందిన వారే ఎక్కువగా ఉన్నారు. ఏటా హోలీ వేడుక జరుపుకోవడానికి హంపీకి టూరిస్టులు భారీ సంఖ్యలో వస్తుంటారు. కానీ ఈసారి టూరిస్టుల సంఖ్య బాగా తగ్గింది.



# ఛాంపియన్స్ ట్రోఫీతో పాక్‌కు తీవ్ర నష్టం

**● దాదాపు రూ. 740 కోట్లు నష్టపోయిన బోర్డు**

2025 ఛాంపియన్స్ ట్రోఫీ వల్ల పాకిస్థాన్?కు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఈ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చిన పాక్? ఆర్థికంగా భారీగా నష్టపోయినట్లు తెలుస్తోంది. టోర్నమెంట్ నిర్వాహణతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు దాదాపు రూ. 740 కోట్లు నష్టపోయినట్లు కథనాలు వస్తున్నాయి. దీంతో నష్టాన్ని పూడ్చుకోవడానికి బోర్డు సతమతమవుతోంది. ఆటగాళ్ల ఫీజులు తగ్గించే ఆలోచన చేస్తున్నట్లు అక్కడి మీడియా పేర్కొంది. దాదాపు 29 ఏళ్ల తర్వాత ఐసీసీ టోర్నమెంట్? ఆతిథ్య హక్కులు దక్కించుకున్న పాకిస్థాన్ స్టేడియాల రెనొవేషన్ పనులపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగానే 58 మిలియన్ డాలర్లను రావల్పిండి, లాహోర్, కరాచీ స్టేడియాల ఆధునీకరణ పనుల కోసం వెచ్చించింది. ఇక ఈవెంట్ సన్నాహాల కోసం మరో 40 మిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. అంటే దాదాపు 98 మిలియన్ డాలర్ల ఖర్చు అయ్యింది! అయితే హోస్టింగ్ ఫీజు కింద పీసీబీకి 6 మిలియన్ డాలర్లే అందినట్లు తెలుస్తోంది. మరోవైపు టికెట్ విక్రయాలు, స్పాన్సర్?షిప్?లు కూడా అంతంత మాత్రంగానే వచ్చాయి. దీంతో పీసీబీకి దాదాపు 85 మిలియన్ డాలర్లు నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఇది పీసీబీకి కోలుకోలేని దెబ్బ అనే చెప్పుకోవాలి. పీసీబీ ఇంతటి భారీ నష్టాన్ని పూడ్చుకునే ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే ఆటగాళ్ల ఫీజుల్లో కోత విధించాలని డిసైడ్ అయ్యిందట. ఆటగాళ్ల మ్యాచ్ ఫీజును రూ.40 వేల నుంచి రూ.10 వేలకు పీసీబీ ఎలాంటి అధికారిక సమాచారం లేకుండా తగ్గించినట్లు అక్కడి మీడియా పేర్కొంది. అలాగే ఆటగాళ్లకు 5 స్టార్ హోటల్ వసతులను కూడా తగ్గించి, ఎకానమీ హోటళ్లతో సర్దుకోవాలని బోర్డు సూచించినట్లు సమాచారం.దాదాపు 29ఏళ్ల తర్వాత ఐసీసీ టోర్నమెంట్?కు ఆతిథ్య హక్కులు దక్కించుకుంటే స్వదేశంలో పాక్ ఆడింది ఒక్క మ్యాచ్ మాత్రమే. అందులోనూ పాకిస్థాన్ ఓడింది. హైబ్రిడ్ మోడల్? వల్ల భారత్?తో మ్యాచ్? దుబాయ్?లో ఆడగా, బంగ్లాదేశ్?తో జరగాల్సిన మూడో మ్యాచ్? వర్షం కారణంగా రద్దైంది. దీంతో ఒక్క విజయం సాధించకుండానే పాక్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.

# కార్బిన్ బోష్‌కు పీసీబీ లీగల్ నోటీసులు

**● ముంబయి ఇండియన్స్‌కు దూరమయ్యే అవకాశం**



ముంబయి ఇండియన్స్ ఆల్ రౌండర్ కార్బిన్ బోష్‌కు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) లీగల్ నోటీసులు జారీ చేసింది. ముందుగా పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ఆడేందుకు అంగీకరించి, హఠాత్తుగా ముంబయి ఇండియన్స్‌తో ఒప్పందం చేసుకోవడమే అందుకు కారణంగా తెలిపింది. సౌతాఫ్రికాకు చెందిన బోష్ ఈ ఏడాది పాకిస్థాన్ మీదే తన అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ఆ సిరీస్‌లో సత్తా చాటడం వల్ల అతడ్ని పీఎస్ఎల్ ఫ్రాంఛైజీ పెషావర్ జల్మి తమ జట్టులోకి తీసుకుంది.అయితే గతేడాది జరిగిన ఐపీఎల్ మెగావేలంలో తాము కొన్న దక్షిణాఫ్రికా పేసర్ లిజాడ్ విలియమ్స్ గాయపడడం వల్ల ముంబయి ఇండియన్స్ అతడి స్థానాన్ని బోష్?తో భర్తీ చేసుకుంది. ముందు పీఎస్ఎల్ ఫ్రాంఛైజీతో ఒప్పందం చేసుకుని, ముంబయి జట్టుకు మారడంపై పీసీబీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో బోష్?కు పీసీబీ లీగల్ నోటీసులు పంపించింది.2016లో పీఎస్ఎల్ ప్రారంభమైంది. ఇప్పటివరకు ఐపీఎల్, పీఎస్ఎల్ ఒకేసారి జరగలేదు. ఈ సారి మాత్రం రెండు లీగ్?లు కొద్ది రోజుల వ్యవధిలోనే జరుగుతున్నాయి. మామూలుగా ఐపీఎల్ కంటే పీఎస్ఎల్ ముందు జరుగుతుంది. కానీ ఈసారి ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహించాల్సి రావడం వల్ల ఐపీఎల్ మొదలైన రెండు వారాలకు పీఎస్ఎల్ ప్రారంభం కానుంది. దీంతో బోష్ పీఎస్ఎల్?కు దూరమై, ఐపీఎల్‌లోనే కొనసాగనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే అతడికి పీసీబీ నోటీసులిచ్చింది. లీగ్ నుంచి నిష్క్రమించడం వల్ల ఎదురయ్యే పరిణామాలను బోష్?కు వివరించింది. ఈ విషయంపై వివరణ ఇవ్వాలని కోరింది.కాగా, ఐపీఎల్ 18వ ఎడిషన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్? కోల్?కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్?కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరగనుంది. ఇప్పటికే అన్ని ఐపీఎల్ ఫ్రాంచైజీలు ప్రాక్టీస్?ను ముమ్మరంగా చేశాయి. ఐపీఎల్?లో రాణించాలని విదేశీ ప్లేయర్లు సైతం తీవ్రంగా శ్రమిస్తున్నారు.

# ప్రపంచంలోనే అత్యుత్తమ ఫినిషర్ ధోనీ

**- పంజాబ్ కింగ్స్ హిట్టర్ శశాంక్ సింగ్**

టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై పంజాబ్ కింగ్స్ హిట్టర్ శశాంక్ సింగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ ప్రపంచంలోనే అత్యుత్తమ ఫినిషర్ మహేంద్ర సింగ్ ధోనీ అని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో శశాంక్ సింగ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ధోనీని తొలిసారి కలిసినప్పుడు తనను గుర్తుపట్టాడని తెలిపాడు. 'ప్రపంచంలోనే అత్యుత్తమ ఫినిషర్ ధోనీ. ఆయనో దిగ్గజం. ధోనీని నేను తొలిసారి కలిసినప్పుడు ఆయన నన్ను గుర్తు పట్టారు. అది నాకు చాలా పెద్ద విషయం. ఎందుకంటే ధోనీలాంటి దిగ్గజ ఆటగాడికి మన పేరు తెలియడం కంటే మించిన గొప్ప విషయం ఏం ఉంటుంది. ఆయన నాకు కొన్ని సలహాలు ఇచ్చారు. అవి నాకు బాగా ఉపయోగపడ్డాయి.' అని శశాంక్ సింగ్ తెలిపాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తనకు ఇష్టమని, అతని సారథ్యంలో ఆడటం తన కలని చెప్పాడు. 'ప్రతీ ఒక్కరు రోహిత్ శర్మ కెప్టెన్సీ గురించి సానుకూలంగా చెప్తారు. అతను ఆటగాళ్లకు అండగా ఉంటాడు. వారికి చాలా అవకాశాలు ఇస్తాడు. అతను చాలా తెలివైన కెప్టెన్. అతని ఫీల్డ్ సెటప్ చాలా ఫన్నీగా ఉంటుంది. నేను ఎవరి కెప్టెన్సీలోనైనా ఆడాలనుకుంటే అది రోహిత్ శర్మనే. అతను బోంబేకు చెందినవాడు. ఇప్పటికే అతనితో కలిసి ఒకసారి బ్యాటింగ్ చేసే అవకాశం దక్కింది. అప్పుడు ఆయన కెప్టెన్ కాదు. అతని సారథ్యంలో ఆడాలని ఉంది. అదే నా కోరిక'అని శశాంక్ సింగ్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో శశాంక్ సింగ్ పంజాబ్ కింగ్స్ తరఫున బరిలోకి దిగనున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్లలో శశాంక్ సింగ్ సంచలన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. దాంతో అతన్ని పంజాబ్ కింగ్స్ రూ. 5 కోట్లకు తీసుకుంది.





# లక్నోకు ఆడనున్న శార్దూల్

**● గాయాలతో బాధపడుతున్న లక్నో కీలక ఆటగాళ్లు**

భారత ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్.. మళ్లీ ఐపీఎల్లో కనిపించే సూచనలు ఉన్నాయి. తాజాగా తను లక్నో సూపర్ జెయింట్స్ జెర్సీతో ప్రాక్టీస్ చేస్తున్న ఫొటో సోషల్ మీడియాలో వైరలైంది. నిజానికి గతేడాది మెగా వేలంలో శార్దూల్ ను ఎవరూ కొనుగోలు చేయలేదు. దీంతో అతను అన్ సోల్డ్ గా మిగిలాడు. అయితే తాజాగా లక్నోకి చెందిన వివిధ ఆటగాళ్లు గాయాలతో బాధపడుతుండటంతో శార్దూల్ ను లక్నో తీసుకుందా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తమ జెర్సీతో ప్రాక్టీస్ చేస్తున్న వీడియోను స్వయంగా ఆ జట్టు సోషల్ మీడియా హేండిల్లో షేర్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. అలాగే అంతకుముందు తను లక్నో ఆటగాళ్లతో కలిసి హోలీ వేడుకను కూడా పూర్తి చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో తను లక్నో తరపున ఆడనున్నట్లు స్పష్టం అవుతోంది. నిజానికి దీనికి సంబంధించిన అప్డేట్ ను అధికారికంగా లక్నో ప్రకటించలేదు. ఎవరినైనా ప్లేయర్లను తీసుకుంటే కచ్చితంగా బోర్డుకు తెలియజేయాల్సి ఉంటుంది. ఇక ఐపీఎల్లో శార్దూల్ కు అపార అనుభవం ఉంది. మేటీ జట్ల తరపున తను ప్రాతినిథ్యం వహించాడు. చెన్నై సూపర్ కింగ్స్, కోల్ కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్, రైసింగ్ పూణే సూపర్ జెయింట్స్ (ప్రస్తుతం మనుగడలో లేదు) తరపున ఆడాడు. ఇక గత సీజన్ లో సీఎస్కే తరపున శార్దూల్ ఘోరంగా విఫలమయ్యాడు. 9 మ్యాచ్ ల్లో ఐదు వికెట్లు తీసి, కేవలం 21 పరుగులే చేశాడు. దీంతో మెగా వేలానికి ముందు తనను రిలీజ్ చేశారు. ఆ తర్వాత నవంబర్ లో జెడ్డాలో జరిగిన మెగా వేలంలో రెండ్రోజులపాటు తను వేలంలోకి వచ్చినా, ఏ జట్టూ కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపలేదు. గతంలో ఆర్పీఎస్ కు ఆడిన అనుభవం ఉండటం, ఆ జట్టు రద్దయినా, సదరు యాజమాన్యానికి చెందిన మరో టీమ్ లక్నో రూపంలో అందుబాటులో ఉండటంతో శార్దూల్ కు మళ్లీ రీ ఎంట్రీకి దారి దొరికింది. ఇక ఐపీఎల్ వేలంలో అన్ సోల్డుగా మిగలడంతో దేశవాళీ క్రికెట్లో ఆడటంపై తను ఫోకస్ పెట్టాడు. ముంబై తరపున సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో 24 సగటుతో 15 వికెట్లు తీశాడు. అలాగే రంజీ ట్రోఫీలో 35 వికెట్లతో సత్తా చాటాడు. రంజీల్లో అతని సగటు 22 కావడం విశేషం. అలాగే బ్యాటింగ్ లో విశేషంగా రాణించాడు. ఇక లక్నో జట్టులో మయాంక్ యాదవ్, అవేశ్ ఖాన్, మోసిన్ ఖాన్ తదితర పేసర్లు గాయాల బారిన పడటంతో వాళ్ల స్థానంలో శార్దూల్ ను లక్నో తీసుకునే అవకాశముంది. దీనిపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశముంది. లక్నో తన తొలి మ్యాచ్ ను 24న విశాఖపట్నంలో ఆడనుంది. ఆతిథ్య ఢిల్లీ క్యాపిటల్స్ తో లక్నో అమీతుమీ తేల్చుకోనుంది.

# ఆరో టైటిల్ కోసం సిద్ధమౌతున్న చెన్నై

**● పటిష్టమైన బ్యాటింగ్ లైనప్‌తో జట్టు**

**● బౌలింగ్ విభాగంలోనూ బలంగా చెన్నై**

ఐపీఎల్ 2025 సీజన్ 18 మార్చ్ 22 నుంచి ప్రారంభం కానుంది. ఈసారి అన్ని జట్లు సమూల మార్పులతో బరిలో దిగుతున్నాయి. చాలా జట్లకు సారధులు కూడా మారిపోయారు. గత సీజన్‌లో గ్రూప్ దశకే పరిమితమైన చెన్నై సూపర్ కింగ్స్ ఈసారి అదరగొట్టేందుకు ప్లేయింగ్ 11 సిద్ధం చేస్తోంది. ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ ఐదు సార్లు టైటిల్ సాధించిన సీఎస్కే ఆరవ టైటిల్ కోసం అన్ని అస్త్రాల్ని సిద్ధం చేస్తోంది. ఈసారి సీఎస్కే జట్టులో సామ్ కుర్రాన్, డెవాన్ కాన్వే, రవిచంద్రన్ అశ్విన్, మహీంద్ర సింగ్ ధోని, రచిన్ రవీంద్ర, రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబే టీమ్ పటిష్టమైన బ్యాటింగ్ లైనప్‌తో ఉంది. ఇక బౌలింగ్ విభాగంలో పతిరానా, నాథన్ ఎల్లిస్, నూర్ అహ్మద్ వంటి ఆటగాళ్లతో బలంగా ఉంది. ఈసారి చెన్నై సూపర్ కింగ్స్ ఇన్నింగ్స్‌ను రుతురాజ్ గైక్వాడ్ -డెవాన్ కాన్వే ప్రారంభించవచ్చని తెలుస్తోంది. లేదా డెవాన్ కాన్వే-రచిన్ రవీంద్ర ఓపెనర్లుగా దిగే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇక దీపక్ హుడా, రాహుల్ త్రిపాఠి, విజయ్ శంకర్ మిడిల్ ఆర్డర్ పటిష్టంగా ఉంటుంది. ఆల్ రౌండర్ కోటాలో శివమ్ దూబే, సామ్ కుర్రాన్, రవీంద్ర జజేజాలకు తిరుగులేదని చెప్పవచ్చు. ఇక పేసర్లుగా మతీషా పతిరానా, అన్షుల్ కాంబోజ్ ఉంటే స్పిన్నర్‌గా అశ్విన్ కీలకం కానున్నాడు. మహీంద్ర సింగ్ ధోనీ కెప్టెన్ కాకపోయినా అంతా అతని కన్నుసన్నల్లోనే నడవనుంది. రుతురాజ్ గైక్వాడ్, డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర, దీపక్ హుడా లేదా రాహుల్ త్రిపాఠి లేదా విజయ్ శంకర్, శివమ్ దూబే, రవీంద్ర జడేజా, ఎంఎస్ ధోని, రవిచంద్రన్ అశ్విన్, సామ్ కుర్రాన్, మతీషా పతిరానా, అన్షుల్ కాంబోజ్ బెంచ్‌కు పరిమితమయ్యే ఆటగాళ్లలో ఖలీల్ అహ్మద్, నూర్ అహ్మద్, షేక్ రషీద్, ముకేష్ చౌదరి, గుర్నప్రీత్ సింగ్, నాథన్ ఎల్లిస్, కమలేష్ నాగర్కోటి, రామకృష్ణ ఘోష్, శ్రేయస్ గోపాల్, వంశ్ బేడి, ఆండ్రీ సిద్ధార్థ్, జామీ ఓవర్టన్ ఉండవచ్చు.




# క్లాసెన్, నికోలస్ పూరన్ బలమైన బ్యాటర్లు

**● ఇద్దరు భారీ సిక్స్ లు బాదుతారు**

**● స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్**



గత కొన్ని రోజులుగా వార్తల్లో తెగ చర్చనీయాంశమవుతోన్న టీమిండియా సీనియర్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ మరోసారి వార్తల్లో నిలిచాడు. రీసెంట్ గా ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ లో కొత్త గర్ల్ ఫ్రెండ్‌తో (రూమర్) కలిసి మైదానంలో సందడి చేసిన అతడు.. తాజాగా ఐపీఎల్ 2025 సీజన్ కోసం ప్రాక్టీస్ ప్రారంభించాడు. ఈ క్రమంలోనే తాజాగా.. తనకు సవాల్ విసిరే బ్యాటర్లు ఎవరో పేర్లు తెలిపాడు. వారిలో కోహ్లీ, రోహిత్ లేకపోవడం గమనార్హం.చాహల్.. ఈసారి పంజాబ్ కింగ్స్ తరఫున ఐపీఎల్ 2025 బరిలోకి దిగబోతున్నాడు. రూ.18 కోట్లు పెట్టి మరీ అతడని పంజాబ్ కింగ్స్ సొంతం చేసుకుంది. ఈ జట్టుకు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు. అయితే తాజాగా ఓ చిట్ చాట్‌లో పాల్గొన్న చాహల్.. సన్ రైజర్స్ హైదరాబాద్ హెన్రిచ్ క్లాసెన్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ నికోలస్ పూరన్ బలమైన బ్యాటర్లు అని చెప్పాడు. వారు భారీ సిక్స్ లు బాదుతారని పేర్కొన్నాడు."నాకు టఫెస్ట్ బ్యాటర్లు ఇద్దరు. ఒకరు హెన్రిచ్ క్లెసెన్. ఇంకొకడు నికోలస్ పూరన్. వాళ్లకు చాలా శక్తి ఉంది. బంతులను బలంగా బాదుతారు. ఎడ్జెస్ లోనూ సిక్స్ లు బాదుతారు. వాళ్లకు బౌలింగ్ వేయడం సవాల్ గా ఉంటుంది. అలానే వాళ్లపై నేను కూడా సిక్స్ లు బాదాను. బానే రాణించాను. అయితే నేను బౌలింగ్ చేసేటప్పుడు ప్రత్యర్థి ఫేమ్ చూడను. స్టార్ బ్యాటర్లా లేదా చిన్న బ్యాటర్లా అనేది చూడను. ఎందుకంటే వాళ్ల ఫేమ్ చూస్తే మనపై ఒత్తిడి పెరుగుతుంది. నా దగ్గర బంతి ఉంది, వాళ్ల దగ్గర బ్యాట్ ఉంది అంతే. నేను యుద్ధంలో గెలవాలి అంతే. నేను 6.5 అడుగుల ఎత్తు ఉండకపోవచ్చు. వెడల్పైన ఛాతీ లేకపోవచ్చు. నా మెదడే నా బలం. నేను దానిపైనే మాత్రం ఫోకస్ చేస్తాను." అని చెప్పుకొచ్చాడు. అలానే ఈ ఐపీఎల్ కొత్త సీజన్‌లో కొత్త అవతారం ఎత్తేందుకు తాను సిద్ధమంటూ చాహల్ ఇటీవలే ఓ వీడియోలో చెప్పాడు. అవకాశం ఇస్తే ఓపెనర్ గా రాణిస్తానని అన్నాడు.పంజాబ్ కింగ్స్ ఈ సీజన్ లో తన తొలి మ్యాచ్ ను మార్చి 25న అహ్మదాబాద్ స్టేడియం వేదికగా గుజరాత్ టైటాన్స్ తో తలపడనుంది.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం





# వార్2 సినిమా రిలీజ్ డేట్ కన్ఫామ్

**• ఆగస్టు 14న రిలీజ్ చేస్తామని సినీవర్గాల వెల్లడి**

ఆర్ఆర్ఆర్ సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఎన్టీఆర్ ఆ తర్వాత దేవర అనే సినిమా చేశాడు. ఈ సినిమా మంచి విజయం సాధించింది. ఇక వార్2 చిత్రంతో బాలీవుడ్ ఎంట్రీ కూడా ఇచ్చాడు. ఇందులో బాలీవుడ్ టాప్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి నటిస్తున్నాడు. ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తూ వస్తున్నారు. అయితే వారి ఎదురుచూపులకి మేకర్స్ పులిస్టాప్ పెట్టారు. యష్ రాజ్ ఫిల్మ్స్ పై యూనివర్స్ గురించి ఓ నెటిజన్ పోస్ట్ పెడుతూ 'వార్ 2' మూవీ గురించి ప్రస్తావించాడు. దీనిపై సదరు నిర్మాణ సంస్థ స్పందిస్తూ గుడ్ న్యూస్ చెప్పింది మేము వార్ 2 మార్కెటింగ్ ప్రారంభించక ముందే అద్భుతంగా సెటప్ చేశారు. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది ఆగస్ట్ 14న థియేటర్లలో అల్లకల్లోలం సృష్టిస్తుంది అంటూ పోస్ట్‌లో రాసుకొచ్చారు. దీంతో అభిమానుల ఆనందం హద్దులు దాటింది. ఇద్దరు పవర్ ఫుల్ హీరోస్ తెరపై జంటగా కనిపిస్తే ఆ సందడి పీక్స్‌లో ఉంటుంది. హృతిక్, ఎన్టీఆర్ పర్ఫార్మెన్స్ చూడడానికి రెండు కళ్లు సరిపోవు అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ఇండిపెండెన్స్ డే స్పెషల్‌గా ఆగస్టు 14న రిలీజ్ చేస్తారని ఎప్పటి నుంచో ప్రచారం సాగుతోంది. అయితే, ఇటీవల హృతిక్ రోషన్‌కు గాయం కావడంతో షూటింగ్‌కు బ్రేక్ పడిందని.. అనుకున్న టైంకు మూవీ రిలీజ్ కాదేమో అనే అనుమానాలు నెలకొనగా, ఎట్టకేలకి క్లారిటీ వచ్చేసింది. హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా తెరకెక్కిన స్పై థ్రిల్లర్ మూవీ 'వార్ కాగా, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్‌గా వార్ 2 వస్తోంది. ఈ సినిమాలో ఎన్టీఆర్, హృతిక్ ప్రధాన పాత్రలు పోషిస్తుండగా.. ఎన్టీఆర్ రా ఏజెంట్‌గా కనిపించనున్నట్లు సమాచారం. అయితే, ఏజెంట్ పాత్రలన్నింటి కంటే డిఫరెంట్‌గా ఈ మూవీలో ఎన్టీఆర్ పాత్ర ఉండనున్నట్లు సినీ వర్గాల సమాచారం. ఈ మూవీతోనే ఎన్టీఆర్ బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా.. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. షూటింగ్ చివరి దశలో ఉన్నట్టు తెలుస్తుంది. ఇక ఈ మూవీ తర్వాత ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ చిత్రం షూటింగ్‌లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది.

# నిరాశలో నిధి అగర్వాల్



నిధి అగర్వాల్ సినిమాలు రెండు వాయిదా

అందాల భామ నిధి అగర్వాల్ నిరీక్షణకు ఇంకాస్తంత టైమ్ పట్టక తప్పడం లేదు. తెలుగులో చేస్తున్న రెండు పాన్ ఇండియా సినిమాలు వాయిదా మీద వాయిదా పడటంతో అమ్మడు కాస్తంత నిరాశకు లోనవుతున్నట్టు తెలుస్తోంది. ఆ మధ్య ఒకే రోజున రెండు పాన్ ఇండియా సినిమాల్లో ఇటు తెలంగాణ, అటు ఆంధ్రా మధ్య చక్కర్లు కొడుతున్నారంటూ నిధి సోషల్ మీడియా వేదికగా తన హర్షాన్ని వెలిబుచ్చింది. తెలుగులో చేస్తున్న ఈ రెండు కూడా క్రేజీ ప్రాజెక్ట్స్ కావడంతో తప్పకుండా తనకు మరోసారి ఈ సినిమాలతో జాతీయ స్థాయిలో క్రేజ్ వస్తుందని నిధి భావించింది. ఇప్పటికే అనేక పర్యాయాలను వాయిదా పడిన పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' మూవీని మే 9న విడుదల చేయబోతున్నట్టు మేకర్స్ తెలిపారు. ఇక మరో పాన్ ఇండియా మూవీ 'ది రాజా సాబ్' విడుదల ఎప్పుడనేది ప్రశ్నగా మారిపోయింది. ఎందుకంటే నిజానికి ఆ సినిమాను ఏప్రిల్ 10న విడుదల చేయాల్సి ఉంది. కానీ గ్రాఫిక్స్ అనుకున్న సమయానికి పూర్తి కాకపోవంతో దానిని జూన్ లేదా జులైకు వాయిదా వేస్తారని సమాచారం. కానీ అదీ ఖచ్చితంగా మేకర్స్ చెప్పడం లేదు. ఏప్రిల్ 10న 'రాజా సాబ్' రాదనే నమ్మకంతో సిద్ధు జొన్నలగడ్డ 'జాక్' మూవీని, ప్రదీప్ మాదిరాజు 'అక్కడ అమ్మాయి – ఇక్కడ అబ్బాయి' సినిమాను విడుదల చేస్తున్నారు. ఇక హిందీ అనువాద చిత్రం 'జాట్' , తమిళ అనువాద చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెలుగులోనూ వస్తున్నాయి. 2022 జనవరి 15న వచ్చిన 'హీరో' సినిమా తర్వాత ఇంతవరకూ నిధి అగర్వాల్ నటించిన మరే చిత్రమూ తెలుగులో విడుదల కాలేదు. దాంతో మూడేళ్ళుగా ఈ రెండు ప్రాజెక్ట్స్ మీదనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. 'ది రాజా సాబ్'లో మరికొందరు కథానాయికలు ఉన్నా... 'హరిహర వీరమల్లు'లో మాత్రం నిధి అగర్వాల్ సోలో హీరోయిన్. పైగా తాజాగా విడుదలైన రిలీజ్ డేట్ పోస్టర్ లో గుర్రమెక్కి ఉన్న నిధి ఫోటోను చూస్తే... ఆమె ఇందులో భారీ యాక్షన్ సన్నివేశాలలోనూ నటించినట్టు అర్థమౌతోంది. మరి ఈ రెండు సినిమాలతో ఆమె ఆశించిన గుర్తింపు దక్కుతుందేమో చూద్దాం.

# అర్జున్ సన్నాఫ్ వైజయంతిలో పవర్‌ఫుల్ రోల్‌లో విజయశాంతి




నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం అర్జున్ సన్నాఫ్ వైజయంతి . కొత్త దర్శకుడు ప్రదీప్ చిలుకూరి తెరకెక్కిస్తున్న ఈ మాస్ యాక్షన్ డ్రామాలో సాయి మంజ్రేకర్ హీరోయిన్‌గా నటించగా.. లేడీ సూపర్ స్టార్ విజయశాంతి ప్రధాన పాత్రలో నటిస్తోంది. కర్తవ్యం సినిమాలో విజయశాంతి పేరు వైజయంతి కాగా ఇప్పుడు ఈ సినిమాలో కూడా అదే పేరు పెట్టారు. ఈ మూవీలో విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్ గానే కనిపిస్తోంది. ఎవరు తప్పు చేసినా వదిలిపెట్టని వైజయంతి కొడుకు విషయంలో ఏం చేసింది అనే కోణంలో సాగే కథలా సినిమా ఉంటుందని టీజర్‌ని చూస్తే అర్థమవుతుంది. 10 సంవత్సరాల నా కెరీర్ లో ఇలాంటి ఎన్నో ఆపరేషన్స్.. కానీ చావుకు ఎదురెళ్తున్న ప్రతీసారి నా కళ్ల ముందు కనిపించే ముఖం.. నా కొడుకు అర్జున్ అంటూ విజయశాంతి వాయిస్ ఓవర్ తో ఈ టీజర్ మొదలైంది. విజయశాంతి వైజయంతి అనే పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా కనిపించగా.. ఆమె కొడుకు పాత్రలో కళ్యాణ్ రామ్ కనిపించాడు. నెక్స్ట్ బర్త్ డే నాటికి పోలీస్ గా ఖాకీ డ్రెస్ లో చూడాలని వైజయంతి తన కొడుకుని కోరుతుంది. కాని లాఠీ చేతపట్టాల్సిన అర్జున్.. కొన్ని అనుకోని పరిస్థితుల్లో కత్తి పట్టుకొని రౌడీల మీద యుద్ధానికి బయలుదేరినట్లు టీజర్ లో చూపించారు. టీజర్‌లో అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఎలివేట్ అయ్యేలా కట్ చేశారు. అయితే హీరోయిన్ ను పూర్తిగా సైడ్ చేశారు. విజయశాంతి చెప్పిన డైలాగ్స్ చూస్తే ఆమెకి కొడుకు అంటే ఎంత ఇష్టమో అర్థమవుతుంది. తల్లీ కొడుకుల మధ్య ప్రేమ, వైరం, ఎమోషన్స్, సెంటిమెంట్ నేపథ్యంలో చిత్రాన్ని తెరకెక్కించినట్టు అర్థమవుతుంది. ఏది ఏమైన టీజర్ సినిమాపై బోలెడన్ని అంచనాలు పెంచేసింది. మీరు టీజర్‌పై ఓ లుక్కేయండి.



# అవకాశాలు పెరిగిన కయాదు లోహర్

చిన్న సినిమాలు ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి మంచి విజయాలను అందుకుంటున్నాయి. అలాంటి సినిమాల్లో డ్రాగన్ సినిమా ఒకటి. కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో అందాల భామ కయాదు లోహర్ పేరు మారుమ్రోగింది. చిన్న సినిమాలు ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి మంచి విజయాలను అందుకుంటున్నాయి. అలాంటి సినిమాల్లో డ్రాగన్ సినిమా ఒకటి. కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో అందాల భామ కయాదు లోహర్ పేరు మారుమ్రోగింది. ఈ అమ్మడి అందానికి కుర్రకారు ఫిదా అయ్యారు. యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా వచ్చిన డ్రాగన్ సినిమాతో కయాదు లోహర్ ఆడియన్స్ హృదయాలను కొల్లగొట్టింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ చిన్నదాని పేరే వినిపిస్తుంది. సినిమాలో అమ్మడి లుక్స్, యాక్టింగ్ అంతా పర్ఫెక్ట్‌గా అనిపించింది. అమ్మడి ఫీచర్స్ చూసిన ఎవరైనా సరే స్టార్ మెటీరియల్ అనేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ చిన్నది తెలుగులోకి అడుగుపెట్టనుందని తెలుస్తుంది. గతంలో ఓ తెలుగు సినిమాలో నటించింది. ఇప్పుడు మరో తెలుగు సినిమాలోనూ నటిస్తుందని అంటున్నారు. డ్రాగన్ సినిమా పుణ్యమా అని కయాదు లోహర్ కు క్రేజీ ఆఫర్స్ క్యూ కడుతున్నాయి. తెలుగులో ఇప్పటికే రెండు సినిమాలకు సైన్ చేసిందని తెలుస్తుంది.



# సల్మాన్‌తో నటించడం ఆనందంగా ఉంది : రష్మిక

బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ హీరోగా ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'సికందర్'. ఇందులో సల్మాన్ సరసన రష్మిక కనిపించనున్నారు. ఇటీవల హోలీ సందర్భంగా ఈ సినిమా నుంచి 'భం భం భోలే శంకర' అనే పాటను విడుదల చేశారు. ఈ మధ్యనే విడుదల చేసిన పాట యూట్యూబ్‌ను షేక్ చేసింది. ఇందులో సల్మాన్, రష్మిక స్టెప్పులు అలరించాయి. మధ్యలో కాజల్ అగర్వాల్ తళుక్కున మెరిసింది. ఈ పాట మిలియన్‌ల వ్యూస్‌తో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఆ పాట బీటీఎస్‌ను చిత్రబృందం విడుదల చేసింది. బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ హీరోగా ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'సికందర్'. ఇందులో సల్మాన్ సరసన రష్మిక కనిపించనున్నారు. ఇటీవల హోలీ సందర్భంగా ఈ సినిమా నుంచి 'భం భం భోలే శంకర' అనే పాటను విడుదల చేశారు. ఈ మధ్యనే విడుదల చేసిన పాట యూట్యూబ్‌ను షేక్ చేసింది. ఇందులో సల్మాన్, రష్మిక స్టెప్పులు అలరించాయి. మధ్యలో కాజల్ అగర్వాల్ తళుక్కున మెరిసింది. ఈ పాట మిలియన్‌ల వ్యూస్‌తో సోషల్ మీడియా లో ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఆ పాట బీటీఎస్‌ను చిత్రబృందం విడుదల చేసింది. రష్మిక మాట్లాడుతూ.. సల్మాన్‌ఖాన్‌తో నటించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.



# పెళ్లి తర్వాత స్పీడ్ పెంచిన కీర్తిసురేష్



సినీరంగంలో హీరోయిన్ కీర్తి సురేష్ కు మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఈ అమ్మడి అందానికి అభినయానికి అందరూ ఫిదా అవ్వాల్సిందే. తెలుగులో మహానటి సినిమాతో ఉత్తమ నటిగా ఏకంగా జాతీయ అవార్డ్ అందుకుంది. సినీరంగంలో హీరోయిన్ కీర్తి సురేష్ కు మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఈ అమ్మడి అందానికి అభినయానికి అందరూ ఫిదా అవ్వాల్సిందే. తెలుగులో మహానటి సినిమాతో ఉత్తమ నటిగా ఏకంగా జాతీయ అవార్డ్ అందుకుంది. ఇటీవలే బేబీ జాన్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. కీర్తి సురేష్ తల్లిదండ్రులు ఇద్దరూ సినీరంగానికి చెందినవారే. ఆమె తండ్రి ప్రముఖ నిర్మాత కాగా.. తల్లి ఒకప్పటి నటి. బాలనటిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కీర్తి.. మలయాళంలో మూడు సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించింది. ఆ తర్వాత గీతాంజలి సినిమాతో హీరోయిన్ గా మారింది. తెలుగులో రామ్ పోతినేని సరసన నేను శైలజ సినిమాతో హీరోయిన్ గా పరిచయమైంది. ఆ తర్వాత టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమెకు ఆఫర్స్ క్యూ కట్టాయి. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం టాప్ హీరోయిన్ గా దూసుకుపోతున్న కీర్తి.. ఇటీవలే పెళ్లి చేసుకుంది. పెళ్ళికారణంగా సినిమాలకు చిన్న బ్రేక్ ఇచ్చిన ఈ చిన్నది. ఇప్పుడు వరుస సినిమాలతో బిజీగా మారనుంది. అంతే కాదు పెళ్లి తర్వాత వరుస ఫోటో షూట్స్ తో మతిపోగొడుతోంది. తాజాగా కొన్ని గ్లామరస్ ఫోటోలు వదిలింది ఈ చిన్నది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656